

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 134 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 14, ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 134 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 14, ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# దేశ భద్రతను.. దెబ్బకొడుతున్నారు




## రాజ్యాంగ నిర్మూలనలో భాగంగా రహస్య కుట్రలు చేస్తున్నారు





డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

స్వార్థం ముదిరిన దేశంలో భారత రాజ్యాంగం అవమానపరచబడుతుందని డాక్టర్ బరిగెల శివ మనోవేదన చెందారు.బాబాసాహెబ్ అంబేద్కర్ 136వ జయంతి సందర్భంగా దేశంలో ఒక్కసారిగా రాజ్యాంగ పితామహునిపై గౌరవ మర్యాదలు పెరిగిపోతున్నాయని అవన్నీ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలను జరుపుకునే వరకేనని అలాంటి నామమాత్రపు ఉత్సవాలను 136 సంవత్సరాలుగా జరుపుకుంటూనే ఉన్నామని వాటి వల్ల అంబేద్కర్ ఆశయాలు చురుగ్గా గాని మెరుగ్గా గాని ముందుకు సాగడం లేదన్నారు.భారత రాజ్యాంగ నిర్మాతను గౌరవించుకోవడంలో ఎలాంటి తప్పులేదు కానీ రాజ్యాంగ నిర్మాణ ఆశయాలు ఒక్కొక్కటిగా నిర్మూలన చేయబడుతుండగా సంబరాల్లో మునిగి తేలడం కన్నా సాంకేతిక పోరాటాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు.

- హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

2

అంబేద్కర్ ఆశయ సాదనపరులను అణిచివేస్తున్నారు

దేశాన్ని రక్షించే రాజ్యాంగాన్ని అమాంతం లేకుండా చేయాలని చూస్తున్నారు

అంబేద్కర్ జయంతి ఆచారంగా ఆచరించకండి

షెడ్యూల్ కులాలే భారత రాజ్యాంగాన్ని గౌరవించలేకపోతున్నారు

అధికారిక కార్యక్రమాల్లో అనర్హు లంతా అంబేద్కర్ జయంతిని అగౌరవ పరుస్తున్నారు

దేశం బతికి ఉండాలంటే భారత రాజ్యాంగం చల్లగా ఉండాలి

భారత రాజ్యాంగాన్ని ప్రమాదంలోనికి నెట్టివేస్తున్న ప్రభుత్వాలు

అంబేద్కర్ పాదాలకు మొక్కేవాళ్లే రాజ్యాంగాన్ని కాలరాస్తున్నారు

అదుపుతప్పుతున్న ప్రభుత్వాలపై అణగారిన వర్గాల పోరాడుతున్నాయి

డాక్టర్ బరిగెల శివ

# చిట్టి తల్లి.. చివరి చూపు

కన్నీటి పర్యంతం మధ్యన ముగిసిన బాల లక్ష్య అంత్యక్రియలు
పాడే మోసిన మేనమామ డాక్టర్ బరిగెల శివ
కుటుంబంలో గుండెలు పగిలే రోదన మిగిలింది
బంగారు తల్లిది బలవంతపు మరణం
అర్ధాంతరంగా చనిపోవడం ఎంతో విచారకరం
కోటి ఆశలు కన్నీటి పర్యంతమయ్యాయి
ఒక్కసారిగా కన్నీరు పెట్టుకున్న గ్రామస్తులు
చివరి చూపు కోసం బారులు తీరిన జనం



2

# నిప్పుల కొలిమిలా ఏపీ..

పలు ప్రాంతాల్లో 44 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

విజయవాడ, జై భీమ్ న్యూస్



ఏపీలో సూర్యుడు ప్రతాపం చూపిస్తుండటంతో రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారుతోంది. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రజలకు కీలక హెచ్చరికలు జారీ చేసింది. ఇవాళ కూడా రాయలసీమ, కోస్తా జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని

- మిగతా 6లో..

## ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి - ఎర్రబెల్లి స్వర్ణ

3

## తెలంగాణలో ఈ నెల 22 నుంచి ఆర్టీసీ ఉద్యోగుల సమ్మె

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణలో ఆర్టీసీ సమ్మె సైరన్ మోగింది. ఈ నెల 22వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు వెళుతున్నట్లు తెలంగాణ ఆర్టీసీ జేఏసీ ప్రకటించింది. గత నెల 13వ తేదీన యాజమాన్యానికి సమ్మె నోటీసులు ఇచ్చినట్లు తెలిపింది. కానీ యాజమాన్యం నుంచి ఎలాంటి హామీ రాలేదని వెల్లడించింది. ప్రభుత్వం, యాజమాన్యం ముందు తాము 32 డిమాండ్లను ఉంచామని పేర్కొంది. ఈ మేరకు ఆర్టీసీ జేఏసీ వైస్ ఛైర్మన్ థామస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే సమ్మె నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు సమ్మె నుంచి వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతభత్యాలు ఇవ్వాలని పలు డిమాండ్లు యాజమాన్యం ముందు ఉంచినట్లు తెలిపారు.




# బరాబర్ పరీక్ష రాయిస్తాం

ఎఫ్ఐఆర్ కేస్‌తో మాకు సంబంధం లేదు
కమిటీ విచారణలు తర్వాత సంగతి
న్యాయస్థానం ఇంటీరియమ్ ఆర్డర్ రావడానికి మేమే సహకరించాం
ఆర్టీఐలు పెట్టిన ఇవ్వని ఆధారాలు కేసులో ఉన్న వ్యక్తులకు ఎలా ఇచ్చారు
వీసీ పేరు చెప్పి పరీక్ష రాయిస్తున్నారు
ప్రిన్సిపల్ కమిటీ నివేదిక ఉన్నట్టా లేనట్టా
శ్రీవిద్య కుటుంబాన్ని మానసికంగా వేధిస్తున్న కేయూ అధికారులు
పరీక్ష రాయించడంలో ప్రధాన పాత్ర పోషించిన ఓఎస్డి ఆచార్య వెంకటరామ్ రెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం
కీచకుని రహస్య దందకు హద్దులు లేవు

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా సామాన్యుడి ఆయుధంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

# బరాబర్ పరీక్ష రాయిస్తాం

**ఎఫ్ఐఆర్ కేస్‌తో మాకు సంబంధం లేదు**
**కమిటీ విచారణలు తర్వాత సంగతి**
**న్యాయస్థానం ఇంటీరియమ్ ఆర్డర్ రావడానికి మేమే సహకరించాం**
**ఆర్టీఐలు పెట్టిన ఇవ్వని ఆధారాలు కేసులో ఉన్న వ్యక్తులకు ఎలా ఇచ్చారు**
**వీసీ పేరు చెప్పి పరీక్ష రాయిస్తున్నారు**
**ప్రిన్సిపల్ కమిటీ నివేదిక ఉన్నట్టా లేనట్టా**
**శ్రీవిద్య కుటుంబాన్ని మానసికంగా వేధిస్తున్న కేయూ అధికారులు**
**పరీక్ష రాయించడంలో ప్రధాన పాత్ర పోషించిన ఓఎస్డి ఆచార్య వెంకటరామ్ రెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం**
**కీచకుని రహస్య దందకు హద్దులు లేవు**

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

కేయూను కుదిపేసిన శ్రీవిద్య ఆత్మహత్య మరణం కేయూ పాలన అధికారులకు ఏ విధమైన సంబంధం లేనట్లుగా నిర్ధారణకు వస్తున్నట్లు కేసులో ఇరుక్కుని కమిటీల ముందు హాజరై వాంగ్మూలాలను ఇచ్చిన విద్యార్థులను రిజిస్ట్రార్ ఉత్తర్వుల మేరకు సెమిస్టర్ కాలం పాటు సస్పెండ్ చేసిన ప్రిన్సిపాల్ రెండు రోజులు గడవక ముందే కెమిస్ట్రీ,బయోటెక్నాలజీ,హెడ్స్ ముందస్తుగానే అనుకున్న ప్లాన్ ప్రకారం ప్రిన్సిపాల్ సస్పెండ్ చేసిన లేఖను రిజిస్ట్రార్ కనుసందుల్లో విద్యార్థినీలకు చేరవేసి కోర్ట్ ను ఆశ్రయించే విధంగా చేయడమే కాకుండా కోర్టులో ఏ విధమైన విషయాన్ని పొందుపరచాలో ముందస్తుగానే కేయూ అధికారులు సలహాలు సూచనలు చేస్తూ,కోర్టుకు వకాల్తు కౌంటర్ నమోదు చేయకుండా నిలుపుదల చేసి కోర్టుకు హాజరు కాకుండా,ఇంటీరియమ్ ఆర్డర్ తెప్పించి ప్రిన్సిపల్ కమిటీలో సభ్యులైన హెడ్స్ కు పరీక్ష నిర్వహించే అవకాశం బాధ్యతలను అప్పగిస్తూ దగ్గరుండి పరీక్ష రాయించమని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం ఓఎస్డి ఆచార్య వెంకటరామ్ రెడ్డి,ముందస్తుగా ప్రిన్సిపాల్, రెండు విభాగాల హెడ్స్ కు ఓరల్ సూచనలు చేసి చేతులు దులుపుకొని మొత్తం మీదుగా పరీక్ష రాయించి వాళ్ళ అంటే ఏమిటో నిరూపించుకున్నారు.ఒకవైపు శ్రీవిద్య మరణించిన విషయంపై ఎఫ్ఐఆర్ నమోదు చేయబడి కోర్టులో కేసు నడుస్తుండగా రెండు కమిటీల నివేదికలలో ఎఫ్ఐఆర్ కేసు ఎక్కడ ప్రస్తావించకుండా అనుకున్న ప్లాన్ ప్రకారంగా కేసును పక్కదారి పట్టిస్తూ విచారణ ఆధారాలను మాయం చేస్తూ కోర్టు పేరు చెప్పి ముద్దాయిలుగా ఉన్న విద్యార్థినిలకు పరీక్ష నిర్వహించడం చరిత్రలో మొట్టమొదటిసారిగా చూడాల్సి వస్తుంది.అధికారులే అడ్మిషన్స్ రద్దు పరచడం అదే అధికారులు పరీక్షరాయించడం అధికారుల గుంపంత విచారణ కమిటీలో సంతకాలు పెట్టడం వాటిని కోర్టుకు సమర్పించకుండా అడ్డుకోవడం ఇదంతా గమనించాల్సి ఉంటుండగా శ్రీవిద్య కుటుంబంలో మరొకరిని బలికొనేంతవరకు కేయూ అధికారుల ఆగడాలు ఆగేలా లేవని స్పష్టంగా తేలిపోతుంది.పైగా ఇంటిదగ్గర చనిపోయినట్లుగా ప్రచారం చేస్తూ విశ్వవిద్యాలయానికి సంబంధం ఏముంటుందంటూ అధికారులు దవాయించడం చూస్తుంటే మొత్తం మీదుగా చట్టపరిధిలోని అంశాన్ని చేతిలోనికి తీసుకోవడమే కాకుండా న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించిన విధానాన్ని గుప్పిట్లోనికి తీసుకొని వీసీ పేరును వాడుకుంటూ పరీక్ష నిర్వహించి తదుపరి విచారణ కొనసాగిస్తామని తెలుపుతున్న అధికారుల ఆలోచనలు చేస్తుంటే శ్రీవిద్య కేసును విశ్వవిద్యాలయంతో సంబంధం లేకుండా చూపించడం కోసం తెగారటపడుతున్నారు.అధికారులకు తెలియని విషయం ఏమిటంటే న్యాయస్థానాల పరిధిలో ఎస్ఆర్ నమోదు చేయబడిన విధానంపై చార్జిషీటర్ రూపంలో విచారణ జరుగుతున్నప్పుడు ప్రస్తుతం ఇంటీరియమ్ ఆర్డర్ కు సహకరించిన అధికారుల బండారం బయటపడక తప్పదని అందులో ప్రధానంగా కీచకుని తోపాటు,రిజిస్ట్రార్,ఓఎస్డి ఇరుక్కునే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది.మొండిపోకడతో తప్పుడు విధానాలకు పాల్పడుతున్న అధికారులంతా శ్రీవిద్య మరణానికి కాకతీయ విశ్వవిద్యాలయానికి సంబంధం లేదని నిరూపించుకోవడం కోసం కమిటీల మీద కమిటీలు వేసి నివేదికల అంశాల పరంగా లోతైన విచారణను జరగకుండా అడ్డుపడుతూ అడ్డదారిలో విశ్వవిద్యాలయ ఆధారాలను అనుకూలమైన వ్యక్తులకు ఇస్తూ ఇతరులు అడుగుతున్న ప్రతి సందర్భంలో రహస్యమైన వని దాటవేస్తూ శ్రీవిద్య కేసును కుటుంబ సభ్యులపై రుద్దే ప్రయత్నం చేస్తుండడం గమనిస్తుంటే కేయూ అధికారులే కావాలని చట్టాలను న్యాయస్థానాలను తప్పుదోవ పట్టిస్తూ రహస్య విచారణ సమాచారాలను అనుకూలంగా మార్చుకోవడం కోసం రాజమార్గాలను నిర్ధారించుకుంటూ అందరూ ఏకమై మూకుమ్మడిగా సంతకాలు చేసుకొని పరీక్షలు రాయిస్తుండడం గమనిస్తుంటే పేపర్లో ఎన్ని వార్తలు రాస్తే అధికారులుగా అంత చట్ట విరుద్ధమైన పనులు చేసి చూపిస్తామని నేడు అధికారులు నిర్వహిస్తున్న పరీక్షలు యూనివర్సిటీ న్యాయాన్ని నట్టేట ముంచుతున్నాయి.పరీక్షలు రాయించిన బాధ్యత ఎవరు తీసుకుంటారు రిజిస్ట్రార్,ఓఎస్డి లు సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

**కేయూలో కీచకుని దందే కీలకం**

# అందరివాడు అంబేద్కర్ - మానవతవాది అంబేద్కర్!!

(నిజామాబాద్ జై భీమ్ న్యూస్)

కులం ముళ్లకంచెలను తన మేధస్సుతో తెంచిన సాహసి అంబేద్కర్.మంచినీటి చెరువులో మనుషుల హక్కుల కోసం..చరిత్ర పుటల్లో మహద్ సత్యాగ్రహమై గర్జించిన సింహం!బడుగు బలహీన వర్గాల గుండెల్లో ఆత్మవిశ్వాసపు దీపం..నిమ్న జాతుల బతుకుల్లో నిలిచిన వెన్నెల రూపం!వేల ఏళ్ల అన్యాయానికి ముగింపు పలుకుతూ..సమత, మమత, సౌభ్రాతృత్వాలే పునాదులుగా.. ప్రజాస్వామ్య భారతానికి దిక్సూచిని అందించిన జ్ఞాన సూర్యుడు!అతడు రాసిన రాజ్యాంగం కేవలం చట్టాల పుస్తకం కాదు..అది అణగారిన వర్గాల విముక్తి పత్రం!మహిళల సంకెళ్లను తెంచిన హిందూ కోడ్ బిల్లు అస్త్రం!"చదవండి.. సమీకరించండి.. పోరాడండి.."

అన్న ఆయన పిలుపు ఒక మంత్రమై ప్రతిధ్వనిస్తోంది..

అతడు పట్టిన కలం కోట్లాది మంది తలరాతలను మార్చింది!

మనుషులంతా ఒక్కటేనని చాటిన మానవతావాది..

బౌద్ధం వెలుగులో శాంతిని వెతికిన కరుణామూర్తి!జాతి గొలుసులతో బంధించిన సమాజానికి జ్ఞానమే ఆయుధమని నేర్పిన మహోన్నతుడు నీవు

అంధకారంలో చిక్కుకున్న జనజీవితాలకు విద్యా దీపం వెలిగించిన దివ్యజ్యోతి నీవు...చిన్నతనంలో చవిచూసిన అవమానాల్ని.. చైతన్యంగా మార్చి చరిత్రగా రాసిన శిల్పి నీవు నీ కలం కేవలం అక్షరాలు రాయలేదు అది సమానత్వపు సంధ్యారాగం వినిపించింది...భారత రాజ్యాంగ రూపకర్తగా ప్రతి పౌరుని హక్కుల పునాది వేసిన ప్రణేత నీవు అన్యాయపు అంధకారాన్ని తొలగించేందుకు న్యాయసూర్యుడై ఉదయించినావు...బడుగు బలహీన వర్గాల గుండెల్లో.ఆత్మవిశ్వాసాన్ని నింపిన మహోన్నతుడు

"విద్య పొందు, పోరాడు, సంఘటితమవు" అని

జీవితానికి దారి చూపిన మార్గదర్శి నీవు...

– జటావత్ రాజు (యువ కవి, రచయిత)

తెలంగాణ విశ్వవిద్యాలయం, నిజామాబాద్. 9347196364.

# దేశ భద్రతను దెబ్బ కొడుతున్నారు

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)



భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను జయంతి ఉత్సవాల పేరు మీద నామమాత్రంగా గౌరవించుకోవడం వల్ల పెద్దగా ప్రయోజనం ఏమీ ఉండదని తెలిపారు.రాజ్యాంగానికి విరుద్ధంగా దేశంలో జరుగుతున్న అరాచకాలను అణగారిన వర్గాలు బహుజనులు పసిగట్టలేకపోతున్నారని కేవలం నామమాత్రంగా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని జపం లాగా పాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో పెరిగిపోతున్న దాడుల పట్ల షెడ్యూల్ కులాలు అప్రమత్తంగా ఉండాల్సింది పోయి భారత రాజ్యాంగ వ్యతిరేక విధానాలను, నినాదాలను కొన్ని కుల సంఘాలు పాటిస్తున్నాయని అదంతా భారత రాజ్యాంగ రక్షణకు విరుద్ధం లాంటిదని గుర్తు చేశారు.క్రమక్రమేనా భారత రాజ్యాంగంలోని ప్రధాన చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు షెడ్యూల్ కులాలను టార్గెట్ చేసుకొని మాత్రమే రాజ్యాంగంపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని తీవ్రంగా హెచ్చరించారు.షెడ్యూల్ కులాలు మతపరమైన విభేదాలతో కులపరమైన విభేదాలతో విచ్ఛిన్నమై ఒకరినొకరు విమర్శించుకుంటూ కాలం వృథా చేస్తుండగా వాటిని ఆసరా చేసుకున్న ప్రభుత్వాలు భారత రాజ్యాంగాన్ని నిర్మూలించడం కోసం షెడ్యూల్ కులాల సంఘాలని పావులుగా వాడుకుంటున్నారని గుర్తు చేశారు.ఏ ప్రభుత్వ వ్యవస్థలో చూసిన ఉన్నత అధికారుల స్థాయిలో అగ్రవర్ణాలు ఉంటుండగా వాళ్ల కిందిస్థాయిలో షెడ్యూల్ కులాలకు చెందిన అధికారులు ఉంటూ వాళ్ల వాళ్ల సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులపై నిప్పులు చెరిగే కుట్రలు పన్నుతున్నారని అగ్రవర్ణాల చేతులకు మట్టి అంటించుకోకుండా షెడ్యూల్ కులాల అధికారులచే షెడ్యూల్ కులాలని అణిచివేస్తున్నారని ఇదంతా భారత రాజ్యాంగ నిర్మూలంలో భాగంగా జరుగడం లాంటిదేనని గుర్తు చేశారు.భారతదేశంలో 1947లో స్వాతంత్ర్యం ఏర్పడ్డ తర్వాత 1989లో ఎస్సీ ఎస్టీ చట్టం అమల్లోకి వచ్చిందని దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 42 సంవత్సరాల కాలం పాటు షెడ్యూల్ కులాలు అగ్రవర్ణాల దాడులను ఎదుర్కొంటూ అణిచివేత సామ్రాజ్యంలో మునిగితేలుతూనే ఉన్నారని సరిగ్గా 1984లో ప్రముఖ న్యాయవాది బొజ్జ తారకం,కత్తి పద్మారావు,ప్రజా గేయ రచయిత గద్దర్ లాంటి మహానుభావులు షెడ్యూల్ కులాలకు జరుగుతున్న అన్యాయాలపై అణచివేతలపై అకారణంగా ప్రాణాలు కోల్పోతున్న విధానాలపై షెడ్యూల్ కులాలు ఎదుర్కొంటున్న దాడులపై నిర్విరామంగా పోరాటాలు చేసినందున 1989లో ఎస్సీ ఎస్టీ చట్టం అమల్లోనికి వచ్చిందని అమల్లోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ఎస్సీ ఎస్టీలే విపరీతమైన దాడులు ఎదుర్కొంటున్నారని ఎస్సీ ఎస్టీ సంక్షేమాలు రాష్ట్రస్థాయిలో జాతీయ స్థాయిలో ప్రభుత్వ ఆధీనంలో ఏర్పాటు చేయబడినప్పటికిని కులవివక్షత పేరు మీద మత వివక్షత పేరు మీద జాతి వివక్షత పేరు మీద రక్షణ లేని బ్రతుకులు బ్రతుకుతున్న షెడ్యూల్ కులాలను ఒకవైపు బూతులు తిడుతూనే మరోవైపు దాడులు చేసే సంస్కృతి నేటి వరకు పోలేదని అంటే షెడ్యూల్ కులాలపై ఎంతటి ప్రత్యక్ష దాడులు ప్రేరేపితం అవుతున్నాయో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వాలకు కనీస చిత్తశుద్ధి లేకనే భారత రాజ్యాంగంపై నామమాత్రపు జపం పాడుతున్నారని వివరంగా విమర్శించారు.నిజాయితీగా ప్రస్తావించాల్సి వస్తే కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి గనుక ఉంటే భారత రాజ్యాంగాన్ని ఎందుకు ఇంతలా అవమాన పరుస్తారంటూ సూటిగా నిలదీశారు.ప్రస్తుతం దేశవ్యాప్తంగా భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి పోరాటం చేస్తున్న మహనీయులలో కాంగ్రెస్ పార్టీ యువనేత రాహుల్ గాంధీ,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ,మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,డీఎస్పీ నేత డాక్టర్ విశారదన్ మహారాజ్,మాజీ ఐఏఎస్ అధికారి కొప్పుల రాజు,లాంటివాళ్ళు రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం పాటుతుండగా కేవలం భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలనే ఏకైక నినాదంతో జై భీమ్ సంస్థను ఏర్పాటు చేసి దేశవ్యాప్తంగా పత్రికా రంగం ద్వారా టీవీ రంగం ద్వారా రాజ్యాంగ విలువల సారాంశాలను దేశ ప్రజలతో పాటు ప్రభుత్వాలకు తెలియజేస్తున్నామని గర్వంగా చెప్పారు.జై భీమ్ సంస్థ నిర్మాణం మొదలుకొని నేటి వరకు ఎన్నో రకాల మానసిక దాడులు శారీరకదారులు ఆర్థిక దాడులు జై భీమ్ సంస్థ కార్యాలయం పై దాడులు ఎన్నో జరిగాయని వాటన్నిటిని ఎదుర్కొంటూ సంస్థను నడిపిస్తున్నానని అందులో భాగంగానే భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని సాంకేతిక పోరాటాన్ని కొనసాగిస్తున్నామని గుర్తు చేశారు.మనం చేసే పోరాటాలే మనం చేసే కార్యక్రమాలు మనం నిజాయితీగా నిలబడే జీవిత విధానమే భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి దోహదపడగలరని తెలిపారు.ప్రభుత్వ అధికారుల ఐకమత్యం కుల సంఘాల సమన్వయం షెడ్యూల్ కులాల పోరాటం ఐక్య పరచబడితే తప్ప భారత రాజ్యాంగాన్ని ఉన్నపాటుగా రక్షించుకోలేమని గుర్తు చేశారు.ప్రభుత్వాలు ఏకపక్ష నిర్ణయాలతో ప్రజలతో సంబంధం లేకుండా ప్రజల మనోభావాలతో సంబంధం లేకుండా షెడ్యూల్ కులాల జీవన విధానాలు ఆశయాలతో సంబంధాలు లేకుండా భారత రాజ్యాంగంలోని కేవలం షెడ్యూల్ కులాలకు చెందిన అంశాలపై చట్ట సవరణలు అంటూ బ్రతికున్న రాజ్యాంగాన్ని బలి కొనాలని చూస్తున్నారని అదంతా రాజకీయ అధికార బలుపులో భాగమేనని అలాంటి ప్రభుత్వాలను మట్టికరిపించే వరకు షెడ్యూల్ కులాలు నిరంతర పోరాటాలు చేయాల్సి ఉంటుందని గుర్తు చేశారు.భారత రాజ్యాంగం దేశ ప్రజలకు అందించిన అత్యంత పరిజ్ఞానం కలిగిన అంబేద్కర్ నిమ్న జాతీయుడని అందువల్లనే భారత రాజ్యాంగానికి తగినంత గౌరవం దక్కట్లేదని తెలిపారు.భారతదేశ దిశ నిర్దేశాన్ని రాజ్యాంగం రూపంలో రచించిన బాబాసాహెబ్ అంబేద్కర్ పరిజ్ఞానాన్ని అగ్రవర్ణాలు అంగీకరించిన అంగీకరించలేకపోయిన తను చదువుకున్న పట్టాల లెక్కలను పసిగట్టడానికి అగ్రవర్ణాల జీతాలు సరిపోవు అన్నారు.వందల సంవత్సరాల పాటు దేశం ఎలా ఉండాలో తన కలంతో నిర్మించిన అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడం కోసం రాజకీయ పార్టీలకు అతీతంగా అధికార హోదాలకు అతీతంగా ఉద్యోగ హోదాలకు అతీతంగా ప్రజాసంఘాల కతీతంగా ఐక్యవేదికగా ఏర్పడి భారత రాజ్యాంగం పై జరుగుతున్న దాడులను అంతర్గత కుట్రలను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.రైతులపై జరిగిన దాడులలో రైతులే నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడి వాళ్ళ హక్కులను కాపాడుకోగలిగినారని అదే తరహాలో ఎస్సీ ఎస్టీ కేసులను నిర్వీర్యం చేయాలని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు సహాయం తీసుకొని చట్ట సవరణకు ప్రయత్నం చేసినప్పుడు ఉత్తర దక్షిణాది రాష్ట్రాలు పోరాడి కాపాడుకోగలిగినాయని అందులో భాగంగా ఒక్కరోజు దేశ బందులో 11 మంది ప్రాణాలు పోగొట్టుకున్నారని సంగతిని మర్చిపోకూడదన్నారు.భారత రాజ్యాంగాన్ని రచించిన షెడ్యూల్ కులాల మహనీయుడు దేశ రాజకీయాలు ఈ విధంగా ఉండాలని నిర్దేశించడం వల్లనే ఈరోజు వరకు ప్రభుత్వాలు దేశాన్ని పాలిస్తున్నాయని పాలనలో కొనసాగిస్తున్న ప్రతి విధానం భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగానే ఉంటున్నాయన్న సంగతిని మర్చిపోకూడదన్నారు.ఎన్నికల విధానం మొదలుకొని అధికార పదవులు మొదలుకొని మంత్రి పదవులు మొదలుకొని అన్ని రాజ్యాంగబద్ధంగా జరుగుతున్నప్పుడు షెడ్యూల్ కులాలను నిందించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయస్థానాలను ఎందుకు ఉపయోగించుకుంటున్నారు. తీవ్రంగా హెచ్చరించారు.చేతగాని దద్దమ్మలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను పాలిస్తున్నందునే దేశవ్యాప్తంగా దాడులు పెరిగిపోతున్నాయని తీవ్రంగా హెచ్చరించారు.అణగారిన వర్గాలను అణిచివేస్తే తప్ప ప్రభుత్వాలకు బలం పెరిగేలా లేదనేది స్పష్టంగా తేలిపోతుందన్నారు.షెడ్యూల్ కులాలకు చెందిన విద్యార్థి మేధావులు నిరుద్యోగ మేధావులు కుల సంఘాలు నిరంతరం పోరాడుతూనే ఉన్నాయని వాళ్లందరితోపాటు సమాజ రక్షణ బాధ్యతలో భాగంగా అధికార రక్షణ బాధ్యతలో భాగంగా సామాజిక ఉద్యమ రక్షణ భాగంలో భాగంగా భారత రాజ్యాంగం రక్షణ భారత జాతికి మూల కారణం అనే నినాదం కలకాలం నిలబడాలంటే ప్రతి ఒక్కరం భారత రాజ్యాంగాన్ని గుండెలకు అద్దుకొని జీవించాల్సి ఉంటుందని గుర్తు చేశారు.ప్రభుత్వాలు అమలుపరుస్తున్న చట్టాలు న్యాయస్థానాలు ప్రభుత్వాలకు సహకరిస్తున్న విధివిధానాలు షెడ్యూల్ కులాల జీవితాలను తీవ్రంగా వెనక్కి నెట్టేస్తున్నాయని వాటన్నిటిని పసిగడుతూ మేధావి వర్గం రూపంలో దేశవ్యాప్తంగా భారత రాజ్యాంగ రక్షణ పోరాటం చేపట్టాల్సి ఉందని తెలుపుతూ.మనం తలపెట్టే ప్రతీ కార్యక్రమం స్వార్థం లేకుండా నిస్వార్థంగా ముందుకు సాగినప్పుడు రాజ్యాంగ రక్షణ ఫలితాలు సర్వసాధారణంగానే మెరుగుపరచబడతాయన్నది ప్రతి ఒక్కరు గుర్తించాలని తెలిపారు.

# చిట్టి తల్లి చివరి చూపు

**కన్నీటి పర్యంతం మధ్యన ముగిసిన బాల లక్ష్య అంత్యక్రియలు**
**పాడే మోసిన మేనమామ డాక్టర్ బరిగెల శివ**
**కుటుంబంలో గుండెలు పగిలే రోదన మిగిలింది**
**బంగారు తల్లిది బలవంతపు మరణం**
**అర్ధాంతరంగా చనిపోవడం ఎంతో విచారకరం**
**కోటి ఆశలు కన్నీటి పర్యంతమయ్యాయి**
**ఒక్కసారిగా కన్నీరు పెట్టుకున్న గ్రామస్తులు**
**చివరి చూపు కోసం బారులు తీరిన జనం**



రాయపర్తి (జై భీమ్ న్యూస్)

ఇంటర్ పరీక్షల ఫలితాలతో మనస్థాపన చెందిన బాల లక్ష్య మానసిక వేదనతో బలవంతంగా మరణించిన విషయం విధితమే సోమవారం చిట్టితల్లి స్వగ్రామమైన బురాన్ పల్లి గ్రామంలో అంత్యక్రియలు ముగిసాయి.ఎంతో కలిసిమెలిసి ఉండే చిట్టి తల్లి మరణించిన వార్త తెలియగానే కడసారి చివరి చూపు చూసుకోవడానికి గ్రామస్తులే కాకుండా మండలంలోని ప్రజలు ఎక్కువ సంఖ్యలో హాజరై వాళ్ల ప్రగాఢ సానుభూతిని కుటుంబానికి తెలియజేశారు.ఈ సందర్భంగా జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ మేనమామ బాధ్యత నిర్వహిస్తూ పాడేమోసి ఎంతో వేదనపడ్డారు.రెండు రోజుల ముందు అందరం కలిసి మెలిసి ఆనందంగా గడిపాం ఆలోపే చిట్టితల్లి మరణించడం కుటుంబంలోనే కాదు గ్రామంలోనే కాదు మా అందరి మనసుల్లో గుండెల నిండా బాధను మిగిలిందని ఆవేదన చెందారు.కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటూ బాల లక్ష్య కోరుకున్న ఆశయాలు నెరవేర్చుటకు తన అన్న అభిషేక్ రూపంలో నెరవేర్చే ప్రయత్నాలు చేస్తామని కుటుంబ సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది.కలిసిమెలిసి ఉండే కుటుంబంలో ఒక్కసారిగా కన్నీటి చాయలు నెలకొన్నాయని బాల లక్ష్య అంత్యక్రియల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరు చిట్టితల్లి చావుకు కారణమైన సమాచారాన్ని తెలుసుకొని ఎంతో విలపించారు.బాల లక్ష్య బలవంతపు మరణానికి కారణమైన విషయంపై కుటుంబ సభ్యులతో పాటు మేనమామగా తన వంతు బాధ్యతగా తప్పకుండా న్యాయపోరాటం చేస్తామని అన్యాయం జరిగిన విషయాన్ని వెలుగులోనికి తీసుకొచ్చి ఇలాంటి సంఘటనలు నరావృతం కాకుండా తప్పకుండా పోరాడుతామని కుటుంబ పరంగా సమాజపరంగా కోరుకునేది ఏదైతే ఉందో ఇంటర్ విద్యార్థులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని భవిష్యత్తును నిర్ధారించుకునే విషయంలో ఇంటర్ విద్య పెద్ద కీలకము కాదని దానిని గుర్తిస్తూ చదువులో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# “విద్యా వ్యవస్థలో అసలు లోపం ఎక్కడ?”






**ఉపాధ్యాయులపై నిందలు సమంజసమా? : అనిల్ కాందారి**

**ఎంఆర్ హ్యూమన్ రైట్స్ & ఆంటీ కరప్షన్, తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ**

**హైద్రాబాద్, 13 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

విద్యార్థుల చదువులో తక్కువ ఫలితాలు వచ్చినప్పుడల్లా ఉపాధ్యాయులనే పూర్తిగా బాధ్యులుగా నిలపడం సరైన విధానం కాదని విద్యావేత్తలు, నిపుణులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత విద్యా వ్యవస్థలో అసలు సమస్యలను పక్కనబెట్టి, ఉపాధ్యాయులపై మాత్రమే అధిక ఒత్తిడి పెంచడం వల్ల విద్యా నాణ్యత దెబ్బతింటోందని వారు హెచ్చరిస్తున్నారు. విద్య అనేది ఒకే వ్యక్తి కృషి ఫలితం కాదని, అది ఉపాధ్యాయుడు, విద్యార్థి, తల్లిదండ్రులు/సమాజం అనే మూడు కీలక స్తంభాలపై ఆధారపడే సమగ్ర వ్యవస్థ అని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఈ మూడు వర్గాల్లో ఏ ఒక్కటి తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించకపోతే, విద్యార్థుల అభ్యాసంపై ప్రతికూల ప్రభావం పడటం సహజమని వారు వివరించారు. ప్రస్తుతం పరిస్థితుల్లో, విద్యార్థుల వైఫల్యాల్లో ప్రధాన పాత్ర పోషిస్తున్న ఇతర అంశాలను విస్మరించి, దాదాపు మొత్తం బాధ్యతను ఉపాధ్యాయులపై మోపడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఉపాధ్యాయుడు బోధనలో మార్గదర్శకుడిగా ఉండగలడే గాని, ప్రతి విద్యార్థిని ఒకే స్థాయికి తీసుకురావడం లేదా అందరినీ అగ్రస్థానంలో నిలపడం సాధ్యం కాదని స్పష్టం చేస్తున్నారు. మహాభారతంలోని ద్రోణాచార్యుడి ఉదాహరణను ప్రస్తావిస్తూ, ఒకే గురువు వద్ద అస్త్రవిద్య అభ్యసించిన 105 మంది విద్యార్థుల్లో అర్జునుడు మాత్రమే అత్యుత్తమ యోధుడిగా ఎదగడం ప్రతి విద్యార్థి సామర్థ్యం, ఆసక్తి, కృషి వేర్వేరుగా ఉంటాయని నిపుణులు గుర్తు చేశారు. దీనితో విద్యార్థి వ్యక్తిగత శ్రద్ధ, క్రమశిక్షణ, నేర్చుకోవాలనే తపన కీలకమని వారు వెల్లడించారు. ఇక ఒక విద్యార్థి రోజువారీ జీవితాన్ని పరిశీలిస్తే, పాఠశాలలో కేవలం 6 గంటలు మాత్రమే ఉపాధ్యాయుల పర్యవేక్షణలో గడుపుతాడు. మిగిలిన 18 గంటలు ఇంటి, సమాజ వాతావరణంలో గడుపుతాడు. ఆ సమయంలో కుటుంబ పరిస్థితులు, తల్లిదండ్రుల నిర్లక్ష్యం, ఆర్థిక సమస్యలు, టెలివిజన్, మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా ప్రభావం వంటి అంశాలు విద్యార్థి మానసిక స్థితి మరియు చదువుపై ప్రభావం చూపుతున్నాయని నిపుణులు పేర్కొన్నారు. ఇంట్లో క్రమశిక్షణ లేకుండా, చదువుపై ఆసక్తి పెంపొందించకుండా పిల్లలను పాఠశాలకు పంపి, ఉపాధ్యాయుల నుండి అద్భుత ఫలితాలు ఆశించడం వాస్తవానికి విరుద్ధమని వారు అభిప్రాయపడ్డారు. ఒక స్వర్ణకారుడికి బంగారం ఇస్తేనే అద్భుతమైన ఆభరణం తయారు చేయగలడని, మట్టిని ఇచ్చి బంగారం చేయమంటే అది అసాధ్యమని ఉదాహరణగా వివరించారు. అదేవిధంగా, విద్యా వ్యవస్థలో 100 శాతం ఫలితాలు సాధించాలనే లక్ష్యాలు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా లేవని నిపుణులు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఐక్యూ, ఆసక్తి, సామాజిక నేపథ్యం వేర్వేరుగా ఉండటంతో అందరూ ఒకే విధంగా రాణించడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు కనీసం పిల్లల చదువుపై పర్యవేక్షణ చేయకపోవడం, హోంవర్క్ గురించి అడగకపోవడం వంటి అంశాలు కూడా విద్యార్థుల పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో పూర్తి బాధ్యతను ఉపాధ్యాయులపై మోపడం బాధ్యతారాహిత్యంగా మారుతోందని వారు అభిప్రాయపడ్డారు. విద్యా వ్యవస్థను మెరుగుపరచాలంటే ఉపాధ్యాయులను నిందించడం మానుకుని, తల్లిదండ్రులు తమ బాధ్యతను గుర్తించాలి, విద్యార్థుల్లో క్రమశిక్షణ మరియు నేర్చుకోవాలనే తపన పెంపొందించాలి, సమాజం కూడా సానుకూల వాతావరణాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచించారు. “ఉపాధ్యాయుడు మాంత్రికుడు కాదు... మార్గదర్శకుడు మాత్రమే” అని స్పష్టం చేస్తూ, ఈ మూడు వర్గాలు సమన్వయంతో పనిచేసినప్పుడే విద్యార్థుల భవిష్యత్ మెరుగుపడుతుందని వారు తెలిపారు.

# మందమర్రిలో సహారా డిపాజిట్ దారుల ఆగ్రహం

**భారీ నిరసన, డబ్బులు వెంటనే చెల్లించాలంటూ డిమాండ్**

**మందమర్రి, ఏప్రిల్ 13 (జై భీమ్ న్యూస్)**



మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మందమర్రి మార్కెట్‌లో ఉన్న సహారా ఇండియా కార్యాలయం ఎదుట సోమవారం సహారా డిపాజిట్ దారులు భారీగా ధర్నా నిర్వహించారు. సంవత్సరాల క్రితం ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలో పెట్టిన తమ కష్టార్జిత సొమ్ము కాలపరిమితి ముగిసి 4 నుంచి 5 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ చెల్లించకపోవడంపై బాధితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్ల బ్యాడ్జీలు ధరించి, చేతుల్లో ప్లకార్డులు పట్టుకున్న డిపాజిట్ దారులు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తూ “మా డబ్బులు వెంటనే ఇవ్వాలి”, “సహారా మోసం ఆపాలి” వంటి నినాదాలతో ఆందోళన చేపట్టారు. జీవిత పొదుపులను నమ్మకంతో సహారా ఇండియాలో పెట్టుబడి పెట్టామని, కానీ సంస్థ యాజమాన్యం తమను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిరసనలో పాల్గొన్న వారిలో ఎక్కువమంది వృద్ధులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, మహిళలు ఉన్నారు. తమ అవసరాల కోసం పెట్టిన డబ్బులు తిరిగి రాకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. కొంతమంది కుటుంబాలు ఈ డిపాజిట్లపై ఆధారపడి జీవనం సాగించాల్సి వస్తోందని, ప్రస్తుతం జీవనోపాధి కష్టాల్లో పడిపోయామని పేర్కొన్నారు. ఇప్పటికైనా సహారా యాజమాన్యం స్పందించి తమ డిపాజిట్ మొత్తాలను తక్షణమే చెల్లించాలని, లేకపోతే జిల్లా వ్యాప్తంగా నిరసనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే రాష్ట్ర స్థాయిలో ఉద్యమాన్ని విస్తరించేందుకు సిద్ధమని తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు జిల్లా ప్రజాప్రతినిధులను ఆశ్రయిస్తూ ఎమ్మెల్యేలు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణలు తమ సమస్యపై చొరవ చూపి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వమే జోక్యం చేసుకుని సహారా బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తదనంతరం మందమర్రి సహారా ఇండియా మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించి, తమ డబ్బులు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక అధ్యక్షుడు మరియు సహారా బాధితుడు గజెల్లి వెంకటయ్యతో పాటు సిహెచ్ సంజీవ్, డి రాజమౌళి, రామ్ నరేష్ బాబు, సిహెచ్ సంపత్, ఎస్ మధు, దుర్గం మల్లేశ్వరి, భేరి రమాదేవి, దూత లక్ష్మి, పాషా, అబేదా తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి - ఎర్రబెల్లి స్వర్ణ

**హైదరాబాద్ / జై భీమ్ న్యూస్ :**

మహిళలపై కపట ప్రేమ చూపిస్తూ బీజేపీ ప్రభుత్వం మొదటి నుంచే ప్రజలను మోసం చేస్తోందని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ విమర్శించారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలో జరగనున్న తమిళనాడు, పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందాలనే ఉద్దేశంతోనే మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకురావాలని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆమె ఆరోపించారు. సుమారు 40 సంవత్సరాల క్రితమే మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ నాయకత్వంలో మహిళా రిజర్వేషన్‌పై చర్చ ప్రారంభమైందని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మార్గరెట్ ఆల్వా ఆధ్వర్యంలో పార్లమెంట్ కమిటీ ఏర్పాటు చేసి ఈ అంశంపై చర్చలు జరిగాయని తెలిపారు. 2010లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ నాయకత్వంలోని యూపీఏ ప్రభుత్వం రాజ్యసభలో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించిందని, అలాగే 2013లో సోనియా గాంధీ సూచన మేరకు పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టినా ఆమోదం పొందలేదని తెలిపారు. ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టం ప్రకారం జనగణన, డిలిమిటేషన్ పూర్తయ్యాకే మహిళా రిజర్వేషన్ అమలు అవుతుందని, అది 2034 తర్వాతకు వెళ్లే అవకాశం ఉందని ఆమె అన్నారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఈ బిల్లును దశాబ్దం క్రితమే అమలు చేయాల్సి ఉండేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం 40 సంవత్సరాలుగా మహిళా రిజర్వేషన్‌పై స్పష్టమైన దృక్పథంతో ఉందని తెలిపారు.




1992లో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి సుమారు 15 లక్షల మంది మహిళలకు ప్రయోజనం చేకూర్చిందని వివరించారు. ఎస్సీ, ఎస్టీతో పాటు ఓబీసీలకు కూడా మహిళా రిజర్వేషన్‌లో వాటా కల్పించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని స్పష్టం చేశారు. బీజేపీ ప్రభుత్వం ఎన్నికల లబ్ధి కోసం రాజకీయ నాటకం ఆడుతోందని ప్రజలు గమనించాలని కోరారు. ముఖ్యంగా తమిళనాడు, పశ్చిమ బెంగాల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ బిల్లును ముందుకు తెస్తోందని విమర్శించారు. డిలిమిటేషన్ ప్రక్రియపై కూడా ఆమె సందేహాలు వ్యక్తం చేశారు. సీట్ల పెంపు వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం కలిగే అవకాశం ఉందని, ఈ విషయంపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సముచితమే కాదా అని ప్రశ్నించారు. ఈ అంశంపై పూర్తి స్థాయి చర్చ జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకులు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## జై భీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 4వ డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి మహోత్సవాలు

**హనుమకొండ / జై భీమ్ న్యూస్ :**

జై భీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుడిబండల్, హనుమకొండలో 4వ వార్షిక డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి. సమానత్వం, న్యాయం, విద్యకు ప్రతీకగా నిలిచిన మహానేత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో వ్యాప్తి చేయడం ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశం. స్థానిక ప్రజలు, యువత, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

**కార్యక్రమ వివరాలు:**

12/04/2026: పిల్లల కోసం నిర్వహించిన స్పోర్ట్స్ పోటీలు, రంగోలి, వ్యాసరచన మరియు ఎలోక్యూషన్ పోటీలు విజయవంతంగా పూర్తయ్యాయి. చిన్నారుల ప్రతిభకు ఇవి వేదికగా నిలిచాయి.

14/04/2026 (ఉదయం 10:00 గంటలకు): అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించబడుతుంది. ఈ ర్యాలీ ద్వారా ఐక్యత, చైతన్యం పెంపొందించడమే లక్ష్యం.

14/04/2026 (సాయంత్రం 7:00 -- 9:00): గుడిబండల్‌లో 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడనున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజ్ హాజరుకానున్నారు. ప్రముఖుల ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఈ మహత్తర కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయవలసిందిగా జై భీమ్ యూత్ అసోసియేషన్ మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తోంది.

## శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయం -ఎర్రబెల్లి స్వర్ణ





**హైదరాబాద్, గాంధీభవన్ / జై భీమ్ న్యూస్ :**

తెలుగు రాజకీయాల్లో విశిష్ట స్థానాన్ని సంపాదించిన దుద్దిళ్ల శ్రీపాదరావు గారి సేవలు చిరస్మరణీయమని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పేర్కొన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా శ్రీపాదరావు అందరి మన్ననలు పొందారని గుర్తుచేశారు. మంథని నియోజకవర్గ అభివృద్ధితో పాటు రాష్ట్రం నలుమూలల పురోగతికి ఆయన చేసిన కృషి విశేషమని కొనియాడారు. నిరాడంబరత, నిజాయితీ ఆయన వ్యక్తిత్వానికి ప్రతీకలని తెలిపారు. ఒక సాధారణ సర్పంచ్ స్థాయి నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతిగా ఎదిగిన ఆయన ప్రజలకు దగ్గరగా ఉండే నాయకుడని, అదే ఆయనను ప్రజల గుండెల్లో నిలిపిందని ఎర్రబెల్లి స్వర్ణ అన్నారు. ఆయన జీవితం ప్రజా సేవకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు టి. కుమార్ రావు, పీసీసీ నాయకులు, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై మొక్కజొన్నల ఆరబెట్టడంతో బైక్ జారి వ్యక్తికి తీవ్ర గాయాలు

**చెన్నారావుపేట, ఏప్రిల్ 13 (జై భీమ్ న్యూస్)**

నర్సంపేట డివిజన్ పరిధిలోని చెన్నారావుపేట మండలం తోపనగడ్డ తండా వద్ద నిర్లక్ష్యంగా రోడ్డుపై ఆరబోసిన మొక్కజొన్నలు ప్రమాదానికి దారితీశాయి. సూరిపల్లి గ్రామానికి చెందిన పూజారి వెంకన్న ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న సమయంలో రోడ్డుపై ఉన్న మొక్కజొన్నలపై బైక్ జారి కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే స్పందించి చికిత్స కోసం తరలించారు. గ్రామస్తుల వివరాల ప్రకారం, పంటలను రహదారులపై ఆరబెట్టడం ఇటీవల ఎక్కువగా జరుగుతోందని, దీనివల్ల తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో ఈ సమస్య మరింత ప్రమాదకరంగా మారుతోందని వారు చెబుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు రహదారులపై పంటలు ఆరబోసే వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే రహదారి భద్రతపై సంబంధిత శాఖలు ప్రత్యేక చర్యలు తీసుకుని, ప్రజలకు అవగాహన కల్పించాలని కోరుతున్నారు.





# అంబేద్కర్ ఆలోచనలు - నేటి భారత సమాజానికి మార్గదర్శకం

(కేయూ జై భీమ్ న్యూస్)



ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14న జరుపుకునే అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి ఆలోచనలు, ఆశయాలు నేటి భారత సమాజానికి ఎంత ప్రాసంగికమో మనం ఆలోచించాల్సిన సమయం ఇది. భారతదేశం ఆర్థికంగా, సాంకేతికంగా ముందుకు సాగుతున్నప్పటికీ, సామాజిక సమానత్వ సాదనలో ఇంకా అనేక సవాళ్లు ఎదురవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో అంబేద్కర్ చూపిన దారి నేటికీ మార్గదర్శకంగా నిలుస్తోంది.సామాజిక అసమానతలు -- నేటి వాస్తవం: నేటి సమాజంలో కుల, వర్గ, మత మూఢత్వపు సాంస్కృతి, ఆర్థిక అసమానతలు పూర్తిగా తొలగిపోలేదు. గ్రామీణ ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాల్లో ఉన్న లోటు స్పష్టంగా కనిపిస్తోంది. పట్టణ ప్రాంతాల్లో కూడా వనరులు సమానంగా అందకపోవడం ఒక సమస్యగా ఉంది. అంబేద్కర్ గారు సమాజంలో సమాన హక్కులు, సమాన అవకాశాలు అందరికీ అందాలని కోరుకున్నారు. ఈ లక్ష్యం ఇప్పటికీ పూర్తిగా నెరవేరలేదనేది నిజం. అందుకే ఆయన ఆలోచనలు నేటికీ మరింత అవసరమవుతున్నాయి. విద్య -- సామాజిక మార్పుకు మూలం: అంబేద్కర్ గారు "ఎడ్యుకేట్ , ఆగిటేట్ , ఆర్గనైజ్ " అనే సందేశం ద్వారా విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. నేటి డిజిటల్ యుగంలో విద్య మరింత శక్తివంతమైన సాధనంగా మారింది. అయితే, ప్రతి ఒక్కరికీ సమానంగా నాణ్యమైన విద్య అందడం ఇంకా సవాలుగా ఉంది. ప్రభుత్వ పథకాలు, సాంకేతిక వనరులు ఉన్నప్పటికీ, వాటి ప్రయోజనం అందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలి. విద్య ద్వారా మాత్రమే వ్యక్తి తన హక్కులను తెలుసుకుని, సమాజంలో తన స్థానం పొందగలడు.రాజ్యాంగ విలువలు -- ప్రజాస్వామ్యానికి పునాది:కన్స్టిట్యూయంట్ అసెంబ్లీ అఫ్ ఇండియా లో అంబేద్కర్ గారు ప్రతిష్ఠించిన స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం వంటి విలువలు భారత ప్రజాస్వామ్యానికి పునాది. నేటి కాలంలో ఈ విలువలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత. హక్కులను వినియోగించుకునే సమయంలో బాధ్యతలను కూడా గుర్తుంచుకోవాలి. సమాజంలో పరస్పర గౌరవం, సహనం పెరగాలి.ఆర్థిక అభివృద్ధి మరియు సమాన అవకాశాలు: భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగ ఎదుగుతోంది. స్టార్టప్స్, టెక్నాలజీ, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలు అభివృద్ధికి దోహదపడుతున్నాయి. అయినప్పటికీ, ఆర్థిక లాభాలు సమానంగా పంచబడటం లేదు. పేదరికం, నిరుద్యోగం ఇంకా చాలామందిని ప్రభావితం చేస్తున్నాయి. అంబేద్కర్ గారు సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలనే ఆలోచనను ముందుకు తెచ్చారు. ఆ దిశగా ప్రభుత్వాలు, సమాజం కలిసి పనిచేయాలి.యువత పాత్ర -- మార్పుకు దారితీసే శక్తి: నేటి యువతే దేశ భవిష్యత్తు. అంబేద్కర్ ఆలోచనలను అర్థం చేసుకుని, వాటిని ఆచరణలో పెట్టే బాధ్యత యువతపై ఉంది. సోషల్ మీడియా, టెక్నాలజీ వంటి వనరులను సానుకూల మార్పు కోసం వినియోగించాలి. వివక్షలేని సమాజ నిర్మాణం కోసం చైతన్యం కల్పించాలి. సమానత్వం, న్యాయం, మానవ గౌరవం వంటి విలువలను కాపాడటంలో యువత ముందుండాలి.మహిళా సాధికారత -- సమాన సమాజానికి కీలకం: అంబేద్కర్ గారు మహిళల హక్కుల కోసం కూడా కృషి చేశారు. నేటి సమాజంలో మహిళలకు విద్య, ఉపాధి, భద్రత వంటి అంశాల్లో ఇంకా సవాళ్లు ఉన్నాయి. మహిళా సాధికారత లేకుండా సమాన సమాజం సాధ్యం కాదు. అందుకే మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి అవసరం. ఉపసంహారం: ఈ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి ఆశయాలను కేవలం స్మరించుకోవడం కాకుండా, వాటిని నేటి జీవితంలో అమలు చేయడం ద్వారానే నిజమైన నివాళి అర్పించగలం. సమానత్వం, న్యాయం, సోదరభావం అనే విలువలను పాటిస్తూ ముందుకు సాగితేనే భారతదేశం సమగ్ర అభివృద్ధిని సాధిస్తుంది. అంబేద్కర్ చూపిన జ్ఞాన సిద్ధాంత మార్గంలో నడవడం ద్వారానే అంతరాలు లేని నూతన ప్రజాస్వామ్య వ్యవస్థని నిర్మించగలం.

డాక్టర్,కల్లేపల్లి ప్రశాంత్ కాకతీయ యూనివర్సిటీ
సెల్ : 9398089096.



# సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ సైక్లింగ్ పోటీలకు కాకతీయ విశ్వవిద్యాలయ జట్టు ఎంపిక

కాకతీయ యూనివర్సిటీ / జై భీమ్ న్యూస్ :

మహారాష్ట్ర రాష్ట్రంలోని ఛత్రపతి శివాజీ నగర్ లో ఉన్న ఎంజీఎం యూనివర్సిటీ లో ఏప్రిల్ 15 నుండి 18వ తేదీ వరకు నిర్వహించనున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ సైక్లింగ్ రోడ్ (పురుషుల) పోటీలకు కాకతీయ యూనివర్సిటీ జట్టును ఎంపిక చేసినట్లు స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జట్టులో మహమ్మద్ హబీబుద్దీన్, ఎన్. రాకేశ్, పి. మోహన్ లాల్, మహమ్మద్ రీయాజ్, మహమ్మద్ జసీం పాషా, జే. సంజీవ పాల్గొననున్నారు. ఈ జట్టుకు కోచ్ కమ్ మేనేజర్గా విశ్వవిద్యాలయ (ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీ) ఫిజికల్ డైరెక్టర్ ఎం. అన్వేశ్ వ్యవహరించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో విశ్వవిద్యాలయ జట్టు ప్రతిభ కనబరిచి మంచి ఫలితాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బహుజనుల ఆశాజ్యోతి - నవభారత నిర్మాణ కీర్తి!!




(నిజామాబాద్ జై భీమ్ న్యూస్)

ఓ బదుగు జనుల ఆశాజ్యోతి
ఓ బహుజనుల విప్లవ ఖ్యాతి
కులాల కుళ్ళును చూసి
మతాల మౌడ్యాన్ని చూసి
బదుగు వారల బాధల్ని చూసి
గుండెలవిసిన జీవితాలు తెలిసి
ధీన జనుల బ్రతుకువెలుగురీతిగా
సిరిసంపదలందరికీ సమాన రీతిగా!

మహిత వందేమాతర గీత ఫలం
పీడిత తాడిత జనత శ్రామిక ఫలం
విరిసే రీతిగా మురిసే జ్యోతిగా
కుల పోరాటములు చేసినవాడా
ఆ మనుస్మృతి నిరసించిన వాడా!
బహుజనులకు ఆశాజ్యోతివి
బలహీనుల ఆత్మవిశ్వాసానివి
అభినవ నవభావాల
రాజకీయ కార్యదర్శివి
పీడిత బహుజనులకు
రాజ్యాంగ మార్గదర్శివి
అతుల నిరుపమోజ్వల అగ్నికణమా
బహుజనులకు ఆశాజ్యోతి కిరణమా
జగతి మేధావి వర్గపు సవ్యసాచి
సకల విద్యల వరవిజ్ఞాన విరించి!

బహుజనుల ఓ అంబేద్కర్ మహాశయా...
వర రాజ్యాంగ నిర్మాత మహటరీపాధ్యాయా...
నీకు ఇవే భరతజాతి హృదయపూర్వక నీరాజనాలు
నీకు ఇవేభవ్య చరిత వర పూజిత శ్రద్ధాంజలులు
భావి భారత దేశ ప్రజల తరఫున ఘన నివాళు లు...!!

- జటావత్ రాజు (యువ కవి, రచయిత)
తెలంగాణ విశ్వవిద్యాలయం
నిజామాబాద్.9347196364

# అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయండి

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం
(కేవీపీఎస్ )హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్




హనుమకొండ, ఏప్రిల్ 13 జై భీమ్ న్యూస్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ పిలుపునిచ్చారు.సోమవారం హనుమకొండ రాంనగర్ లోని సంఘం జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ .. భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ జయంతినీ ఈ నెల 14న ఘనంగా నిర్వహించాలని కోరారు .బిఆర్ అంబేద్కర్ ఈ దేశంలో కులం ఉండకూడదని, కుల ఆసమానతలు లేని సమాజం కావాలని ఆకాంక్షించారని అన్నారు. కానీ నేడు అంబేద్కర్ కలలుగన్న సమాజం ఏర్పడలేదన్నారు ఇంకా సమాజంలో కుల వివక్ష ,అంటరానితనం పెరుగుతుందన్నారు. కులం పేరుతో కలహాలు జరుగుతున్నాయన్నారు.కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు రక్షణ లేకుండా పోతుందన్నారు. కుల దురహంకార హత్యలు పెరిగిపోతున్న యన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రభుత్వం.విఫలమవుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కలలుగన్న సమాజాన్ని నిర్మించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కె వి పి ఎస్ నాయకులు మూడు సు నారాయణ , ఈ. రవీందర్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వేదికపై కేయూ విద్యార్థుల ప్రతిభ

బడ్జెట్ క్వెస్ట్ 2026లో ఫైనల్‌కు 17 మంది ఎంపిక




హైదరాబాద్ / జై భీమ్ న్యూస్ :

కాకతీయ విశ్వవిద్యాలయం కు చెందిన ఇంజనీరింగ్ మరియు సాంకేతిక కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో జరిగిన "బడ్జెట్ క్వెస్ట్ 2026" పోటీలో విశిష్ట ప్రతిభ కనబరిచి ఫైనల్ రౌండ్‌కు చేరుకుని విశ్వవిద్యాలయానికి గర్వకారణంగా నిలిచారు. మొత్తం 17 మంది ప్రతిభావంతులైన విద్యార్థులు ఈ ప్రతిష్టాత్మక పోటీలో ఎంపికై, జాతీయ స్థాయిలో తమ సామర్థ్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ 12 మరియు 13 తేదీల్లో హైదరాబాద్‌లోని కన్హా శాంతి వనంలో నిర్వహించబడింది. ఈ పోటీలను యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖతో పాటు మై భారత్ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులు "మహిళా రిజర్వేషన్ 2026" అంశంపై జరిగిన అనుకరణ యువ పార్లమెంట్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ ప్రసంగ నైపుణ్యాలు, విధాన రూపకల్పనలో ఉన్న ప్రతిభను ప్రదర్శించారు. క్యాంపస్‌లో నిర్వహించిన పర్యావరణహిత ఆరోగ్య సైక్లింగ్ కార్యక్రమంలో కూడా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అదేవిధంగా తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల మై భారత్ ప్రతినిధులు మరియు సీనియర్ జర్నలిస్ట్ శ్రీ దిలీప్ రెడ్డితో జరిగిన చర్చా కార్యక్రమంలో విద్యార్థులు భారత భవిష్యత్తుకు సంబంధించిన పలు అంశాలపై లోతైన అవగాహన పొందారు. ఆధునిక ప్రపంచంలో ధ్యానం యొక్క ప్రాముఖ్యతపై కన్హా శాంతి వనం గైడ్ కమలేష్ పటేల్ (దాజీ) నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గౌరవ గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే ఫైనల్‌కు చేరుకున్న ఈ విద్యార్థులు భారత ప్రధానమంత్రి మరియు కేంద్ర మంత్రివర్గంతో జరిగిన వర్చువల్ సమావేశంలో పాల్గొనే అరుదైన అవకాశాన్ని కూడా పొందారు. జాతీయ స్థాయిలో కాకతీయ విశ్వవిద్యాలయ కీర్తిని పెంచిన ఈ 17 మంది విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. రమణ, జాతీయ సేవా పథకం కార్యక్రమాధికారులు డాక్టర్ డి. శైలజ, డాక్టర్ ఎం. సౌజన్యతో పాటు బోధన మరియు బోధనేతర సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

# భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 136వ జయంతి ఉత్సవాలు

కాకతీయ యూనివర్సిటీ / జై భీమ్ న్యూస్ :

కాకతీయ విశ్వవిద్యాలయంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 136వ జయంతి ఉత్సవాలను ఏప్రిల్ 14వ తేదీ ఉదయం కాకతీయ యూనివర్సిటీ సెనెట్ హాల్ లో ఘనంగా నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ ఎస్సి/ఎస్టి సెల్ సంచాలకులు, జయంతి ఉత్సవ సభ అధ్యక్షులు డాక్టర్ ఎ. రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఉదయం 10.00 గంటలకు విశ్వవిద్యాలయ ఆడిటోరియం పరిసరాల్లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పిస్తారు. అనంతరం ఉదయం 10.30 గంటలకు సెనెట్ హాల్ లో ప్రధాన సభ నిర్వహించబడుతుంది. ఈ సభలో "సామాజిక న్యాయం , సమానత్వం డాక్టర్ ది విజన్ ఆఫ్ బి.ఆర్. అంబేద్కర్ దృష్టికోణం" అనే అంశంపై వరంగల్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కెమికల్ ఇంజినీరింగ్ విభాగం ఆచార్యులు ఆచార్య ఆనంద్ కిషోర్ కోలా ముఖ్య ఉపన్యాసం అందించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి, గౌరవ అతిథులుగా రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం పాల్గొననున్నారు. ప్రత్యేక అతిథులుగా ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి, విశ్వవిద్యాలయ ఎస్సి/ఎస్టి ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు ఆచార్య ఈసం నారాయణ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుల్లా శ్రీనివాస్ హాజరవుతారు. ఇకపోతే పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్, డాక్టర్ బి. రమ, డాక్టర్ ఎన్. సుదర్శన్, డాక్టర్ బి. సుకుమారి, డాక్టర్ చిర్రా రాజు, ఆచార్య ఎం. నవీన్, కె. అనిత రెడ్డి, పుల్లూరి సుధాకర్, ఎం. బాలు చౌవాన్ తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ జయంతి ఉత్సవాలకు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని డాక్టర్ ఎ. రాజు కోరారు.

# జాతీయ యువ పార్లమెంట్‌లో మెరిసిన కాకతీయ విశ్వవిద్యాలయ విద్యార్థిని సంధ్య






హైదరాబాద్ / జై భీమ్ న్యూస్ :

కాకతీయ యూనివర్సిటీ కాలేజీకి చెందిన ఇంటిగ్రేటెడ్ బయోటెక్నాలజీ 9వ సెమిస్టర్ విద్యార్థిని సంధ్య జాతీయ స్థాయి యువ పార్లమెంట్ కార్యక్రమానికి ఎంపికై ప్రతిభ కనబరిచారు. ఎమ్‌హెచ్‌ఆర్‌డీసీ – (మానవ వనరుల అభివృద్ధి కేంద్రం) రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న ఆమె, అద్భుత ప్రదర్శనతో 4వ స్థానం సాధించారు. ఈ పోటీలు హైదరాబాద్ లో నిర్వహించబడినవి. మేరా యువ భారత్ ఆధ్వర్యంలో, హైదరాబాద్‌లోని కాన్హా శాంతివనం లో నిర్వహించిన మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో సంధ్య పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పు శాఖ మంత్రిగా ఎంపికై తన ప్రతిభను చాటుకున్నారు. "నారీ శక్తి -- వికసిత్ భారత్ కి ఆవాజ్" అనే అంశంపై ఆమె ఇచ్చిన ప్రసంగం మహిళల పాత్రను సుస్థిర పర్యావరణ అభివృద్ధిలో విశేషంగా ప్రతిబింబిస్తూ సభలో అందరినీ ఆకట్టుకుంది. ఈ విజయంతో సంధ్యకు పలువురు అభినందనలు తెలిపారు. ప్రస్తుతం ఆమె ప్రధానమంత్రితో వర్చువల్ సంభాషణలో పాల్గొంటూ, అలాగే తెలంగాణ గవర్నర్‌ను కలిసే అవకాశం కూడా పొందుతున్నారు. సంధ్య సాధించిన ఈ విజయంతో విశ్వవిద్యాలయం గర్వపడుతుండగా, ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

# "క్షేమంగా ఇంటికి చేరండి

మీ కోసం కుటుంబం ఎదురుచూస్తుంది"
వరంగల్ పోలీస్ కమిషనర్ సందేశం

**ఎల్కతుర్తి / జై భీమ్ న్యూస్ :**

సన్ ప్రీత్ సింగ్ వరంగల్ పోలీస్ కమిషనర్ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ఇంటికి చేరాలని, వారి రాక కోసం కుటుంబ సభ్యులు ఎదురు చూస్తుంటారని భావోద్వేగపూర్వకంగా పిలుపునిచ్చారు. "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు "ఆరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని ఈ నెల 18వ తేదీ వరకు నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎల్కతుర్తి మండలం చింతల్ పల్లి గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించేలా అవగాహన కల్పిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, సెంటర్ జోన్ ఉప పోలీస్ కమిషనర్ ధారా కవిత, స్థానిక పోలీస్ అధికారులు మరియు గ్రామానికి చెందిన వాహనదారులు పాల్గొన్నారు. ర్యాలీ ద్వారా గ్రామస్తుల్లో రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించారు.



అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన సభలో కమిషనర్ మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాద సమయంలో ప్రాణాపాయం తగ్గుతుందని తెలిపారు. యువత అతివేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చింతల్ పల్లి గ్రామ సభలో ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేకపోతే గ్రామంలో ప్రవేశం నిరాకరించాలనే తీర్మానం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా గ్రామస్తులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాజీపేట సహాయ పోలీస్ కమిషనర్ ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి వృత్తాధికారి పులి రమేష్, కాజీపేట మరియు హసన్‌పర్తి పోలీస్ ఇన్స్పెక్టర్లు సుధాకర్ రెడ్డి, చేరాలు, ఎల్కతుర్తి, ముల్కనూర్ ఉప ఇన్స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్, రాజు, గ్రామ సర్పంచ్ రజితా రవీందర్, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు సంతాజీతో పాటు ఇతర పోలీస్ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణిస్తేనే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని, అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

## కష్టపడి చదివి ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాలలో ప్రవేశం పొందాలి!






**వడ్డేపల్లి / జై భీమ్ న్యూస్ :**

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల అటానమస్ హన్మకొండలో భౌతిక శాస్త్ర విభాగం మరియు ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఫిజికల్ సైన్స్ గ్రూపు విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి చంద్రమౌళి అధ్యక్షత వహించి, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, కష్టపడి చదివి ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాలలో ప్రవేశం పొందాలని , మంచి ఉద్యోగాలు సాధించాలని అన్నారు. కావున డిగ్రీ మొదటి సంవత్సరము జాయిన్ అయినప్పటినుండే ఖచ్చిత మైన గోల్ పెట్టుకోనో చదువుకోవాలి అన్నాడు. చదువులో మళ్ళీ ఒక మంచి టార్గెట్ కు గివ్అప్ ఇవ్వకుండా చదువుకోవాలి అన్నాడు. డాక్టర్ నాయిని పవన్ కుమార్ రిసోర్స్ పర్సన్ గా విచ్చేసి, బీఎస్సీ పూర్తి అయిన తర్వాత విద్యార్థులకు గల కెరీర్ అవకాశాలు, ఐఐటీ, జామ్, సి పి జెట్, బార్క్, జెస్ట్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, యు పి ఎస్ సి, టీ ఎస్ పీఎస్సీ మొదలైన జాతీయ మరియు రాష్ట్రస్థాయి ప్రవేశ పరీక్షలకు సంబంధించిన విషయాలను వివరించి అవగాహన కల్పించారు. బీఎస్సీ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు కూడా ఎన్నో రకాల ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి సుహాసిని, ఐ క్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ ఎం అరుణ, భౌతిక శాస్త్ర విభాగాధిపతి ఈ కవిత, ప్లేస్మెంట్ సెల్ కోఆర్డినేటర్ పీడీ సుజాత, సైన్స్ గ్రూప్ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## 5 వేల సుపారీ కోసం గాంజా గ్యాంగ్ దాడి

దాడి కేసులో నిందితుల అరెస్ట్




**వరంగల్ / జై భీమ్ న్యూస్ :**

నగరంలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దాడి కేసును పోలీసులు ఛేదించి నిందితులను అరెస్ట్ చేశారు. గాంధీనగర్‌కు చెందిన సురేష్ (38)పై జరిగిన ఈ దాడి ఘటనలో పలువురిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించిన పోలీసులు. మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఏసీపీ శుభం (ఐపీఎస్) ఘటనకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. 5000 రూపాయలకు ఈ దాడి చేశారని తెలిపారు ఈ సందర్భంగా అరెస్ట్ చేసిన నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు.

## హన్మకొండలో వైద్య నిర్లక్ష్యం ఆరోపణలు

ఈ.ఎన్.టి ఆసుపత్రి ఎదుట ఆందోళన





**హన్మకొండ, 13 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

హన్మకొండలోని గౌడ రమేష్ ఈ.ఎన్.టి ఆసుపత్రిలో జరిగిన వైద్యంపై తీవ్ర నిర్లక్ష్యం ఆరోపణలు వెల్లువెత్తడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి గ్రామానికి చెందిన పద్మ (50) అనే మహిళకు ముక్కు ఆపరేషన్ నిర్వహించిన తరువాత పరిస్థితి విషమించిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. వైద్యం వికటించడంతో బాధితురాలికి తీవ్రమైన రక్తస్రావం జరిగిందని, దీనితో ఆందోళన చెందిన ఆమె భర్త, బంధువులు ఆసుపత్రి ఎదుట నిరసనకు దిగారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ద్వారా డబ్బులు క్లెయిం చేసుకొని, అదనంగా మరింత మొత్తాన్ని వసూలు చేసి, తమ కుటుంబ సభ్యురాలి ప్రాణాలతో చెలగాటమాడారని ఆరోపిస్తూ ఆసుపత్రి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న సుబేదారి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. బాధిత కుటుంబ సభ్యులను సముదాయించిన పోలీసులు, ఘటనపై విచారణ చేపడతామని హామీ ఇచ్చారు. అయితే తమకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని బాధిత బంధువులు స్పష్టం చేశారు. ఈ ఘటనపై అధికారుల స్పందన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## రాష్ట్ర స్థాయి యూత్ పార్లమెంట్‌లో కేయూ విద్యార్థిని సంధ్య ప్రతిభ - 4వ స్థానం సాధన

**హైద్రాబాద్, 13 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**



కాకతీయ విశ్వవిద్యాలయం యూనివర్సిటీ కాలేజ్‌కు చెందిన ఇంటిగ్రేటెడ్ బయోటెక్నాలజీ 9వ సెమిస్టర్ విద్యార్థిని సంధ్య రాష్ట్ర స్థాయి నేషనల్ యూత్ పార్లమెంట్‌లో ప్రతిభ కనబరిచి 4వ స్థానం సాధించింది. హైదరాబాద్‌లో ఎంహెచ్ఆర్డీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె ప్రతిభ ప్రత్యేకంగా నిలిచింది. కన్హా శాంతివనం వేదికగా ఎంఆర్ఏ యువ భారత్ నిర్వహించిన మాక్ పార్లమెంట్‌లో సంధ్యకు పర్యావరణ, అటవీ మరియు వాతావరణ శాఖ మంత్రిగా వ్యవహరించే అవకాశం లభించడం విశేషం. "నారీ శక్తి – వికసిత భారత్ కి ఆవాజ్" అనే అంశంపై ఆమె చేసిన ప్రసంగం నిర్వాహకుల ప్రశంసలను అందుకుంది. ఇదే క్రమంలో, ఆమె గౌరవ ప్రధానమంత్రితో వర్చువల్ సమావేశంలో పాల్గొనగా, త్వరలో తెలంగాణ గవర్నర్‌ను ప్రత్యక్షంగా కలుసుకుని తన అభిప్రాయాలను పంచుకోనుంది. తెలంగాణ రాష్ట్రాన్ని, కాకతీయ విశ్వవిద్యాలయాన్ని ప్రతినిధ్యం వహిస్తూ మంత్రిత్వ స్థాయిలో ప్రతిభ కనబరిచినందుకు కేయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈశం నారాయణ, ప్రోగ్రాం ఆఫీసర్ డా. రాధిక తిప్పని సంధ్యను అభినందించారు.

## డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహం నిర్మాణానికి ఆటంకం

మద్దతుగా శ్రీకాంత్ రావణ

**కోలార్ జిల్లా జై భీమ్ న్యూస్ :**

అంబేద్కర్ విగ్రహావిష్కరణను అగ్రవర్ణాలు అడ్డుకుంటున్నాయి, దళిత యువ కులను బెదిరిస్తున్నాయి. కోలార్ జిల్లా యంత్రాంగం, కోలార్ అసెంబ్లీ ఎమ్మెల్యేలు మౌనం వహించారు. భీమ్ సేవా సమితి బృందం ఆ ప్రదేశాన్ని సందర్శించి విగ్రహావిష్కరణ చేయాలని డిమాండ్ చేసింది. కోలార్ జిల్లా, తాలూకా, వేమగల్ , సీతి గ్రామ పంచాయతీ పరిధిలోకి వచ్చే హుల్లన్‌కల్లు గ్రామంలో డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి దళిత యువకులు ముందుకు వచ్చారు. ఈ విషయంపై గ్రామ పెద్దల సమక్షంలో సమావేశం నిర్వహించి, స్థలాన్ని ఖరారు చేసి విగ్రహ నిర్మాణం ప్రారంభించారు. చర్చల అనంతరం ఖరారు చేసిన ప్రదేశం లో విగ్రహ నిర్మాణం చేపట్టడాన్ని, ఆ పరిధిలోకి వచ్చిన అంబేద్కర్ వ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక, దళిత వ్యతిరేకులు పోలీసు శాఖ సిబ్బందితో పాటు, గ్రామంలోని దళిత యువకులను బెదిరించిన అగ్రవర్ణ ప్రజలు అడ్డుకున్నారు. ఈ బెదిరింపుల వల్ల గ్రామంలో భయానక వాతావరణం, మత అల్లర్లు సృష్టించబడ్డాయి. ఆ ప్రదేశాన్ని సందర్శించని కోలార్ జిల్లా కలెక్టర్, తాలూకా తాసిల్దార్, సీతి గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారుల నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యాన్ని భీమ్ ఆర్మీ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రశ్నించారు. గ్రామ పంచాయతీ, ఎస్.సి.పి, టి.ఎస్.పి గ్రాంటుతో పాటు, ప్రత్యేక గ్రాంటు కింద జిల్లా కలెక్టర్, తాలూకా పరిపాలనా అధికారుల సహాయంతో బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని వీలైనంత త్వరగా గ్రామంలో నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. బాబా సాహెబ్ విగ్రహ నిర్మాణంపై నిర్లక్ష్యం వహిస్తే హుల్లంకల్లు గ్రామం నుంచి జిల్లా పాలనాధికారి కార్యాలయం వరకు పాదరక్షలు లేకుండా పాదయాత్ర చేసి కోలారు జిల్లా పాలనాధికారి కార్యాలయానికి చేరుకుని కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున డప్పుల ఉద్యమం నిర్వహిస్తామని శ్రీకాంత్ రావణ హెచ్చరించారు.







## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం: పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్





**హన్మకొండ, 13 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక'లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాలు ఈ నెల 13 నుండి 18 వరకు హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల్లో నిర్వహించనున్నారు. హనుమకొండలోని కాలోజి కళాక్షేత్రంలో నిర్వహించిన ప్రారంభ కార్యక్రమానికి ఎంఎల్సీ బస్వరాజు సారయ్య, పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత కీలకమని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం ద్వారా ప్రాణనష్టాలను నివారించవచ్చని, ముఖ్యంగా హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగించడం, అధిక వేగంతో వాహనాలు నడపకపోవడం వంటి ప్రాథమిక నియమాలను పాటించాలని సూచించారు. యువత బాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. పోలీస్ జాగృతి బృందం, తెలంగాణ సాంస్కృతిక సారథి, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉండగా, కాలోజి కళాక్షేత్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాలకు గురైన వాహనాలను ప్రదర్శించి, వాటి కారణాలను మరియు ట్రాఫిక్ పోలీసులు వినియోగించే పరికరాలను అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీసు, రవాణా, రెవెన్యూ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కళాశాల విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE | సమస్యలపై సమరంగా | Jai Bheem TV STRUGGLE FOR JUSTICE | సామాన్యుడి ఆయుధంగా

# సామ్రాజ్యవాదుల దుశ్చర్యనే జలియన్ వాలాబాగ్ దుర్ఘటన

**జలియన్ వాలాబాగ్ అమర వీరులకు జోహార్లు**

**ఎం సి పి ఐ(యు) హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి నీల రవీందర్**

**తేదీ:13- ఏప్రిల్-2026 (హనుమకొండ జై భీమ్ న్యూస్)**



భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో జలియన్ వాలా బాగ్ దుర్ఘటన ప్రపంచ చరిత్ర పుటల్లో మరుపురాని ఘట్టమని, అది సామ్రాజ్య వాదుల దుశ్చర్యగా ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయని ఎం సి పి ఐ(యు) జిల్లా సహాయ కార్యదర్శి నీల రవీందర్ అన్నారు. ఈరోజు పరకాల పట్టణంలో అమరధమం వద్ద నిరసన తెలిపి క్రొవత్తి లు వెలిగించి అమరులకు జోహార్లు అర్పించడం జరిగింది పార్టీ పరకాల ఇంచార్జీ మాస్ సావిత్రి గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంసిపిఐ(యు) జిల్లా సహాయ కార్యదర్శి నీల రవీందర్ హాజరై మాట్లాడుతూ... జలియన్ వాలా బాగ్ అమరవీరులకు జోహార్లు, సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ విధానం నశించాలి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ తీసి, జలియన్ వాలా బాగ్ దుర్ఘటనలో మృతి చెందిన అమరవీరులకు ఘనంగా నివాళి అర్పించారు. భారత స్వాతంత్ర పోరాట యోధులు రౌలత్ చట్టానికి వ్యతిరేకంగా డాక్టర్ సత్యపాల్, సైఫుద్దీన్ అరెస్టులకు నిరసనగా పంజాబ్ రాష్ట్రం అమృత సర్ పట్టణం లోని జలియన్వాలా బాగ్ తోటలో శాంతియుతంగా సమావేశమైన సందర్భంగా ఆ సభ ను విచ్చిన్నం చేయడానికి జనరల్ డయ్యర్ నేతృత్వంలో నిరాయుధులైన ప్రజలపై ఎలాంటి హెచ్చరికలు లేకుండా విచక్షణారహితంగా కాల్పులు జరుపగా సుమారు 1000 మంది చనిపోగా 2000 మందికి పైగా గాయపడ్డారని అన్నారు. ఇట్టి చర్యకు నిరసనగా విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ తన" నైట్ హుడ్ " బిరుదును త్యజించి నిరసన వ్యక్తం చేశారని గుర్తు చేశారు. నేటికీ జలియన్వాలా బాగ్ దుర్ఘటన జరిగి 107 సంవత్సరాలు పూర్తి అయిందని అన్నారు. సామ్రాజ్యవాదులు నేటికీ వారి దుశ్చర్యలను కొనసాగిస్తున్నారని అందులో భాగంగానే అమెరికా ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్ పై దాడులు చేస్తున్నాయని ఇది ప్రపంచ శాంతికి విఘాతం కలిగించడమే కాకుండా మూడవ ప్రపంచ యుద్ధానికి దారి తీసే ప్రమాదం ఉందని, ఈ విధమైన సామ్రాజ్యవాదుల కుట్రలను ప్రజలు గ్రహించి సామ్రాజ్య వాద పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాలలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున మాలోతు రాజేష్ నాయక్ జిల్లా కమిటీ సభ్యులు చీపురు ఓధయ్య ఒక్కల కిషన్ మంద భద్రయ్య బలుగూరు రాజేశ్వరరావు బలుగూరి, ప్రభాకర్ రావు, వీరగాని రంజిత్, ఆకుల మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన గోడపత్రాల ఆవిష్కరణ

**కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి పిలుపు**



**హన్మకొండ, 13 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 13 నుండి 18 వరకు నిర్వహిస్తున్న రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే గోడపత్రాలు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం వంటి ప్రమాదకర అలవాట్లను పూర్తిగా నివారించాలని హెచ్చరించారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి ప్రచార కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖాధికారి వేనుగోపాల్, సీనియర్ మోటార్ వాహనాధికారి రమేష్ రాథోడ్, ఆర్ ఒ బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబు, మోటార్ వాహనాధికారి కిషోర్ బాబు, ఉదయకీర్తి తదితరులు పాల్గొన్నారు.

# నిప్పుల కొలిమిలా ఏపీ..

మొదటి పేజీ తరువాయి

తెలిపింది. ముఖ్యంగా 33 మండలాల్లో తీవ్రమైన వడగాల్పులు, మరో 44 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని అంచనా వేసింది. విపత్తుల నిర్వహణ సంస్థ నివేదిక ప్రకారం.. పార్వతీపురం మన్యం జిల్లాలో 15, విజయనగరం జిల్లాలో 9, శ్రీకాకుళంలో 4, పోలవరంలో 3, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 1, ఏలూరు జిల్లాలోని ఒక మండలంలో తీవ్ర వడగాలుల ప్రభావం ఉండనుంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. సోమవారం రాష్ట్రంలో నమోదైన ఉష్ణోగ్రతల వివరాలను విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. అత్యధికంగా కడపలో 44.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. నంద్యాల జిల్లా సంజామలలో 44 డిగ్రీలు, తిరుపతి జిల్లా వరదయ్యపాలెంలో 43.8, మార్కాపురం జిల్లా అనుమలపల్లిలో 43.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. కర్నూలు జిల్లా గూడూరులో 43, పల్నాడు జిల్లా దుర్గిలో 42.8, అనంతపురం జిల్లా రాయదుర్గంలో 42.7, నెల్లూరు జిల్లా కొమ్మిపాడులో 42.4 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదైనట్లు సంస్థ పేర్కొంది. ఎండ తీవ్రత, ఉక్కపోత దృష్ట్యా ప్రజలు వీలైనంత వరకు ఇళ్లకే పరిమితం కావాలని అధికారులు కోరుతున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని సూచించారు. బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ వంటివి తప్పనిసరిగా వాడాలని, డీహైడ్రేషన్ బారిన పడకుండా తరచుగా నీళ్లు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి ద్రవపదార్థాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# అందరివాడు అంబేద్కర్ - మానవతవాది అంబేద్కర్!!

కులం ముళ్లకంచెలను తన మేధస్సుతో తెంచిన సాహసి అంబేద్కర్.

మంచినీటి చెరువులో మనుషుల హక్కుల కోసం..

చరిత్ర పుటల్లో మహద్ సత్యాగ్రహమై గర్జించిన సింహం!

బడుగు బలహీన వర్గాల గుండెల్లో ఆత్మవిశ్వాసపు దీపం..

నిమ్న జాతుల బతుకుల్లో నిలిచిన వెన్నెల రూపం!

వేల ఏళ్ల అన్యాయానికి ముగింపు పలుకుతూ..

సమత, మమత, సౌభ్రాతృత్వాలే పునాదులుగా..

ప్రజాస్వామ్య భారతానికి దిక్సూచిని అందించిన జ్ఞాన సూర్యుడు!

అతడు రాసిన రాజ్యాంగం కేవలం చట్టాల పుస్తకం కాదు..

అది అణగారిన వర్గాల విముక్తి పత్రం!

మహిళల సంకెళ్లను తెంచిన హిందూ కోడ్ బిల్లు అస్త్రం!

"చదవండి.. సమీకరించండి.. పోరాడండి.."

అన్న ఆయన పిలుపు ఒక మంత్రమై ప్రతిధ్వనిస్తోంది..

అతడు పట్టిన కలం కోట్లాది మంది తలరాతలను మార్చింది!

మనుషులంతా ఒక్కటేనని చాటిన మానవతావాది..

బౌద్ధం వెలుగులో శాంతిని వెతికిన కరుణామూర్తి!

జాతి గొలుసులతో బంధించిన సమాజానికి
జ్ఞానమే ఆయుధమని నేర్పిన మహోన్నతుడు నీవు
అంధకారంలో చిక్కుకున్న జనజీవితాలకు
విద్యా దీపం వెలిగించిన దివ్యజ్యోతి నీవు...
చిన్నతనంలో చవిచూసిన అవమానాల్ని..

చైతన్యంగా మార్చి చరిత్రగా రాసిన శిల్పి నీవు
నీ కలం కేవలం అక్షరాలు రాయలేదు
అది సమానత్వపు సంధ్యారాగం వినిపించింది...
భారత రాజ్యాంగ రూపకర్తగా
ప్రతి పౌరుని హక్కుల పునాది వేసిన ప్రణేత నీవు

అన్యాయపు అంధకారాన్ని తొలగించేందుకు
న్యాయసూర్యుడై ఉదయించినావు...
బడుగు బలహీన వర్గాల గుండెల్లో
ఆత్మవిశ్వాసాన్ని నింపిన మహోన్నతుడు

"విద్య పొందు, పోరాడు, సంఘటితమవు" అని
జీవితానికి దారి చూపిన మార్గదర్శి నీవు...

**- జటావత్ రాజు (యువ కవి, రచయిత)**
**తెలంగాణ విశ్వవిద్యాలయం,**
**నిజామాబాద్.9347196364.**




# ఇండ్ల గణన పారదర్శకంగా నిర్వహించాలి

**రాష్ట్ర సంచాలకులు భారతి హోళికేరి**




**జిడబ్ల్యూఎంసి, 13 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

జనగణనలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన (హౌస్ లిస్టింగ్) ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో, ఖచ్చితత్వంతో నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర జనగణన సంచాలకులు భారతి హోళికేరి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మునిసిపల్ కమిషనర్లతో ఇండ్ల గణన నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మే 11 నుంచి ప్రారంభమయ్యే ఇండ్ల గణన కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అమలు చేయాలని సూచించారు. ఇందుకోసం ముందస్తుగా ఇండ్ల జాబితా బ్లాక్‌లను సిద్ధం చేయడం, ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్ల నియామకం, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలను సమయానికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తూ ప్రక్రియలో పారదర్శకతను కాపాడాలని తెలిపారు. జనగణన ద్వారా సేకరించే సమాచారంతో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా చేరవచ్చని ఆమె పేర్కొన్నారు. హనుమకొండ కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మరియు జీడబ్ల్యూఎంసీ ఇన్‌చార్జి కమిషనర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ, జిల్లాలో ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిబంధనల ప్రకారం సమన్వయంతో పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటికే గుర్తించిన హౌస్ లిస్టింగ్ బ్లాక్‌లలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల సహకారంతో ఈ ప్రక్రియను విజయవంతంగా అమలు చేస్తామని చెప్పారు. జీడబ్ల్యూఎంసీ పరిధిలో ఇప్పటివరకు సుమారు 87 శాతం ఎన్యుమరేషన్ పూర్తయిందని, హౌస్ బ్లాక్ లిస్టింగ్ ప్రక్రియను నేటితో ముగించనున్నట్లు తెలిపారు. మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేసి లక్ష్యాన్ని చేరుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో సీపీఓ సత్యనారాయణ రెడ్డి, బల్దియా ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, బిర్రు శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# పోషణ్ పక్వాడ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలి

**కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆదేశాలు**



**హన్మకొండ, 13 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లాలో పోషణ్ పక్వాడ కార్యక్రమాలను మండలాల వారీగా ప్రణాళికాబద్ధంగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. ఈ నెల 9 నుంచి 23 వరకు నిర్వహించనున్న పోషణ్ పక్వాడ కార్యక్రమాలపై సోమవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ పోషణ్ పక్వాడ కార్యక్రమాలపై వివరాలు వెల్లడించగా, కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లీబిడ్డల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో పోషకాహారం, ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. చిన్నారుల్లో సృజనాత్మకత పెంపొందించేలా వివిధ కార్యకలాపాలు నిర్వహించడంతో పాటు యోగా కార్యక్రమాలను ప్రవేశపెట్టాలని తెలిపారు. ఇందుకోసం అంగన్వాడీ టీచర్లకు యోగా శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అవసరమైన ఆటవస్తువులు అందుబాటులో ఉంచాలని, "డొనేట్ టాయ్స్" కార్యక్రమం ద్వారా ఆటవస్తువుల సేకరణ చేపట్టాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులను ఈ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని, ప్రతి అంగన్వాడీ కేంద్రం స్థాయిలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, అడిషనల్ డీఆర్డీవో వెంకటేశ్వర్లు, డీఎల్పీవో గంగా భవాని, మెప్మా కోఆర్డినేటర్ రజిత రాణి, జీసీడీవో సునీత, జిల్లా పోషణ్ పక్వాడ కోఆర్డినేటర్ సుమలత తదితర అధికారులు పాల్గొన్నారు.

# వెలివాడలో వెలసిన వేగుచుక్క

**అంబేద్కర్ ఆశయాలకు నూతన దిశ**




**హన్మకొండ, 13 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఉమ్మడి రాష్ట్రాల్లో మహనీయుల విగ్రహాల ప్రతిష్టాపన మరియు పరిరక్షణ కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు పూలే--అంబేద్కర్ విగ్రహాల కమిటీ కన్వీనర్, సామాజికవేత్త, సీనియర్ జర్నలిస్ట్ చీర భరత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత చరిత్రలో అక్షరంతో యుద్ధం చేసి సమాజాన్ని సమానత్వ దిశగా నడిపించిన మహానుభావుడు డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. మహాత్మ జ్యోతిబాపూలే ఆలోచనలకు ప్రేరణగా ఎదిగిన అంబేద్కర్, అణగారిన వర్గాల కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత నాయకుడని అన్నారు. అంబేద్కర్ కేవలం వ్యక్తి కాదని, ఒక చైతన్య యుగమని పేర్కొన్నారు. అమెరికాలోని కొలంబియా విశ్వవిద్యాలయం, లండన్ స్కూల్ ఆఫ్ ఎకానామిక్స్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థల్లో విద్యాభ్యాసం చేసి, జ్ఞానాన్ని సమాజ మార్పు కోసం ఆయుధంగా మార్చుకున్నారని తెలిపారు. "మేధస్సు అభివృద్ధి మనుష్యుని లక్ష్యం" అన్న ఆయన సిద్ధాంతం నేటికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ రూపకర్తగా అంబేద్కర్ చేసిన కృషి అపారమని, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి విలువలను రాజ్యాంగంలో ప్రతిష్టించిన దూరదృష్టి నాయకుడని అన్నారు. అస్పృశ్యత నిర్మూలన, రిజర్వేషన్ల అమలు, మహిళా హక్కుల పరిరక్షణలో ఆయన చేసిన సేవలు చరిత్రాత్మకమని పేర్కొన్నారు. స్త్రీ పురుష సమానత్వంపై అంబేద్కర్ చూపిన దృష్టి విశేషమని, స్త్రీల అభివృద్ధి లేకుండా సమాజ అభివృద్ధి సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారని గుర్తుచేశారు. మహిళల ఆస్తి హక్కులు, వివాహ హక్కులు, ఉద్యోగ రక్షణ కోసం అనేక చట్టాలను తీసుకువచ్చిన విషయాన్ని వివరించారు. అంబేద్కర్ ఆలోచనలు కేవలం చట్టాల్లోనే కాకుండా సమాజంలో విప్లవాత్మక మార్పులకు దారి తీసినవని పేర్కొన్నారు. విద్య, ఉపాధి, రాజకీయ హక్కుల ద్వారా సమాన అవకాశాలను అందించడంలో ఆయన పాత్ర కీలకమని అన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణలో కూడా ఆయన చేసిన కృషి అమూల్యమని తెలిపారు. సామాజిక న్యాయం కోసం బౌద్ధమతాన్ని స్వీకరించడం ఆయన జీవితంలో కీలక ఘట్టమని, అది వ్యక్తిగత నిర్ణయం మాత్రమే కాకుండా సమాజానికి ఒక స్పష్టమైన సందేశమని అన్నారు. ద్వేషం లేకుండా సమానత్వం కోసం పోరాడిన అజాతశత్రువు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ధర్మపత్నీ రమాబాయి అంబేద్కర్ చేసిన త్యాగాలను కూడా గుర్తు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. వారి త్యాగాల పునాదులపై నిర్మితమైన రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. ముగింపుగా, అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు, ఒక యుగమని, ఆయన చూపిన మార్గం సమానత్వ భారతానికి పునాది అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను అమలు చేయడం ద్వారా సమాజంలో నిజమైన మార్పు సాధ్యమని తెలిపారు.

**చీర భరత్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్,**
**రచయిత, సామాజిక విశ్లేషకుడు**

# సన్ రైజర్స్ ఇవాళైనా నెగ్గేనా?... టాస్ గెలిచిన రాజస్థాన్ రాయల్స్



హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం వేదికగా ఐపీఎల్ లో మరో ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమైంది. నేడు సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ జట్లు తలపడుతున్నాయి. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. కాగా, ఇప్పటివరకు 4 మ్యాచ్ లు ఆడిన సన్ రైజర్స్ కేవలం ఒక మ్యాచ్ లోనే గెలిచింది. దాంతో నేటి మ్యాచ్ ఆ జట్టుకు ఎంతో కీలకం. పైగా సొంతగడ్డపై విజయంతో మళ్లీ గెలుపుబాట పట్టాలని ఆరెంజ్ ఆర్మీ భావిస్తోంది. టాస్ గెలిచిన అనంతరం రియాన్ పరాగ్ మాట్లాడుతూ.. "మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. ఈ సీజన్‌లో ఈ వికెట్‌ను తొలిసారి ఉపయోగిస్తున్నారు. కాబట్టి ఆరంభంలో పిచ్ బౌలర్లకు సహకరించే అవకాశం ఉంది. ఇక్కడ ఛేదనలో మాకు మంచి రికార్డు ఉంది" అని తెలిపాడు. సంజూ శాంసన్, సంగక్కరల నుంచి కెప్టెన్సీ మెళకువలు నేర్చుకున్నానని చెప్పాడు. జట్టులో రెండు మార్పులు చేసినట్టు వెల్లడించాడు. హెట్‌మెయయర్ స్థానంలో ప్రిటోరియస్ అరంగేట్రం చేస్తుండగా, బ్రిజేశ్ స్థానంలో తుషార్ దేశ్‌పాండే జట్టులోకి వచ్చాడు.సన్‌రైజర్స్ కెప్టెన్ ఇషాన్ కిషన్ మాట్లాడుతూ.. "గతంలో అండర్-19, రాష్ట్ర జట్లకు కెప్టెన్‌గా చేసిన అనుభవం ఇప్పుడు ఉపయోగపడుతోంది. కెప్టెన్సీ బాధ్యతలు ఆటగాడిగా మరింత రాణించేందుకు స్ఫూర్తినిస్తాయి" అని అన్నాడు. జట్టులో ఒక మార్పు చేసినట్టు, హింగే తుది జట్టులోకి వచ్చినట్టు తెలిపాడు.సన్‌రైజర్స్ హైదరాబాద్: అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, ఇషాన్ కిషన్ (కెప్టెన్/వికెట్ కీపర్), హెన్రిచ్ క్లాసెన్, సలీల్ అరోరా, అనికేత్ వర్మ, నితీశ్ కుమార్ రెడ్డి, హర్ష్ దూబే, శివాంగ్ కుమార్, ప్రఫుల్ హింగే, ఎషాన్ మలింగ.

ఇంపాక్ట్ సబ్స్: స్మరణ్ రవిచంద్రన్, షాకిబ్ హుస్సేన్, లియామ్ లివింగ్‌స్టోన్, శివమ్ మావి, హర్షల్ పటేల్.

రాజస్థాన్ రాయల్స్: యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), రియాన్ పరాగ్ (కెప్టెన్), లువాన్-డ్రే ప్రిటోరియస్, డోనోవన్ ఫెరీరా, రవీంద్ర జడేజా, జోఫ్రా ఆర్చర్, నాండ్రే బర్గర్, సందీప్ శర్మ, రవి బిష్ణోయ్, తుషార్ దేశ్‌పాండే.

ఇంపాక్ట్ సబ్స్: వైభవ్ సూర్యవంశీ, షిమ్రాన్ హెట్‌మెయర్, రవి సింగ్, శుభమ్ దూబే, బ్రిజేశ్ శర్మ.

# భారత క్రికెట్‌ను గ్యారీ కిర్‌స్టెన్ మార్చేశాడు.. అతని కోచింగ్ వల్లే టీమిండియా దశ తిరిగింది: యువీ

టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్, భారత క్రికెట్ జట్టు మాజీ కోచ్ గ్యారీ కిర్‌స్టెన్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. 2008 నుంచి 2011 మధ్య కాలంలో భారత జట్టు సాధించిన విజయాల్లో కిర్‌స్టెన్ కీలక పాత్ర పోషించాడని, అతని కోచింగ్ విధానం జట్టు రూపురేఖలనే మార్చేసిందని యువీ గుర్తుచేసుకున్నాడు. ముఖ్యంగా ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసం నింపి, వారిని నడిపించిన తీరు అద్భుతమని కొనియాడాడు.ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్‌తో 'స్టిక్ టు క్రికెట్' అనే పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ యువరాజ్ ఈ విషయాలను పంచుకున్నాడు. కిర్‌స్టెన్ కోచింగ్‌లో భారత జట్టు ఎదిగిన తీరును వివరిస్తూ... "ఆ సమయంలో గ్యారీ కిర్‌స్టెన్ ప్రభావం చాలా ఉంది. మాకు అప్పుడు కావాల్సింది ఒక మంచి వ్యక్తి. మైదానంలో జట్టుగా మెలగాలని చెప్పే వ్యక్తి అవసరం. గ్యారీ ఆ పాత్రను సంపూర్ణంగా పోషించాడు. అతను చాలా కష్టపడి పనిచేసేవాడు" అని తెలిపాడు.కిర్‌స్టెన్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజునే తమతో చెప్పిన మాటలను యువరాజ్ గుర్తుచేసుకున్నాడు. "కోచ్‌గా వచ్చిన తొలిరోజే, రాబోయే నాలుగేళ్లలో టెస్టులు, వన్డేలు, టీ20లు.. ఇలా మూడు ఫార్మాట్లలోనూ మనం నంబర్ వన్ స్థానానికి చేరుకుంటామని గ్యారీ చెప్పాడు. ఆయన మాటలు విని కొందరు ఆటగాళ్లు ఒకరినొకరు చూసుకున్నారు. 'ఏంటి ఈయన చెప్పేది?' అని ఆశ్చర్యపోయారు. కానీ, ఆస్ట్రేలియా ఆధిపత్యం కొనసాగుతున్న రోజుల్లోనే, అతను చెప్పినట్లు నాలుగేళ్లలో మేము ఆ ఘనత సాధించాం. అతని ఉద్దేశం చాలా గొప్పది. భారత క్రికెట్‌ను కిర్‌స్టెన్ మరో స్థాయికి తీసుకెళ్లాడు" అని యువరాజ్ వివరించాడు.కోచ్ ఇచ్చే భరోసా ఆటగాళ్లపై ఎంత ప్రభావం చూపుతుందో యువీ తన సొంత అనుభవంతో చెప్పాడు. "గ్యారీ ఎప్పుడూ నాతో, 'నువ్వొక గేమ్ ఛేంజర్. నా మ్యాచ్ విన్నర్ నువ్వే. నువ్వు ఎన్నిసార్లు విఫలమయ్యావన్నది నాకు అనవసరం. వెళ్లి మన కోసం మ్యాచ్ గెలిపించు' అని చెప్పేవాడు. ఈ మాటలు నా ఆలోచనా విధానాన్ని పూర్తిగా మార్చేశాయి. జట్టు, కోచ్ నాపై నమ్మకం ఉంచారని అర్థమైంది. 'నువ్వు 20-25 ఓవర్లు బ్యాటింగ్ చేస్తే ఆట స్వరూపమే మారిపోతుంది. వెళ్లి నీ సహజమైన ఆట ఆడు' అని ప్రోత్సహించేవాడు. అతను ఇచ్చిన ఆత్మవిశ్వాసంతోనే నేను స్వేచ్ఛగా ఆడగలిగాను" అని యువీ పేర్కొన్నాడు. కిర్‌స్టెన్ మార్గనిర్దేశనంలోనే భారత జట్టు 2011లో వన్డే ప్రపంచకప్ గెలిచి, అన్ని ఫార్మాట్లలోనూ అగ్రస్థానానికి చేరిన విషయం తెలిసిందే.



# మహిళల టీ20 ప్రపంచకప్‌కు ప్రైజ్ మనీ ఎంత పెరిగిందంటే?



రానున్న మహిళల టీ20 ప్రపంచ కప్ కోసం, అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) రికార్డు స్థాయిలో రూ. 81 కోట్ల (87,64,615 డాలర్లు) ప్రైజ్ మనీని ప్రకటించింది. 12 జట్లతో జరిగే ఈ టోర్నమెంట్ 2026 జూన్-జూలైలో ఇంగ్లాండ్‌లో జరగనుంది. 2024లో యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ (యూఏఈ)లో జరిగిన గత టోర్నమెంట్‌తో పోలిస్తే ఈ ప్రైజ్ ఫండ్ 10 శాతం అధికం. 2024 ఎడిషన్‌లో రూ. 70 కోట్ల (79,58,077 డాలర్లు) నగదు బహుమతిని ప్రకటించారు.న్యూజిలాండ్ గెలిచిన గత టోర్నమెంట్‌లో 10 జట్లు పాల్గొనగా, రాబోయే మహిళా టీ20 ప్రపంచ కప్‌లో మరో రెండు జట్లు జత కలుస్తున్నాయి. ఈసారి విజేతగా నిలిచిన జట్టు రూ. 21.8 కోట్లు, రన్నరప్ రూ. 10 కోట్లు గెలుచుకోనున్నాయి. సెమీస్‌లో ఓడిన జట్లకు రూ. 6 కోట్ల చొప్పున ఇవ్వనున్నారు. గ్రూప్ దశలో గెలిచిన ప్రతి జట్టుకు రూ. 29 లక్షలు అందజేస్తారు. టోర్నీలో పాల్గొనే ప్రతి జట్టుకు (గ్యారెంటీ మనీ) కనీస హామీగా రూ. 2.3 కోట్లు ఇవ్వాలని నిర్ణయించారు.

# ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, ల్యాప్‌టాప్‌లు ఉంటే ఉప్పల్ స్టేడియంలోకి అనుమతిలేదు!

ఉప్పల్ వేదికగా మరికాసేపట్లో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ తలపడనున్నాయి. మ్యాచ్ సందర్భంగా స్టేడియం వద్ద 2 వేలమంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మొత్తం 430 సీసీ కెమెరాలతో భద్రతను పర్యవేక్షిస్తున్నారు. ఈరోజు మధ్యాహ్నం ఒంటి గంట నుంచే ప్రేక్షకులను స్టేడియంలోకి అనుమతించారు. ల్యాప్‌టాప్‌లు, బ్యాగులు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, నీళ్లసీసాలు, సిగరెట్లు, లైటర్లు ఉన్నవారిని స్టేడియంలోకి అనుమతించలేదు.ఈ స్టేడియం చుట్టుపక్కల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ప్రేక్షకులకు ఇబ్బందులు లేకుండా 11 పార్కింగ్ పాయింట్లను ఏర్పాటు చేశారు. మ్యాచ్ టిక్కెట్లు ఉన్నవారు మాత్రమే స్టేడియంకు రావాలని పోలీసులు మొదటి నుంచి విజ్ఞప్తి చేస్తున్నారు. కాగా, సొంత మైదానంలో ఆడిన సన్ రైజర్స్ తొలి మ్యాచ్‌లోనే పరాజయం పాలైంది. ఇప్పటి వరకు నాలుగు మ్యాచ్‌లు ఆడిన సన్ రైజర్స్ ఒక మ్యాచ్‌లో మాత్రమే విజయం సాధించింది. మరోవైపు, రాజస్థాన్ ఇప్పటి వరకు నాలుగు మ్యాచ్‌లు గెలిచి విజయోత్సాహంతో ఉంది.

# సన్‌రైజర్స్‌కు సవాల్.. వైభవ్ సూర్యవంశీని ఆపగలరా?

ఐపీఎల్ 2026లో అప్రతిహతంగా సాగిపోతున్న రాజస్థాన్ రాయల్స్‌ను ఢీకొట్టేందుకు సన్‌రైజర్స్ హైదరాబాద్ సిద్ధమైంది. నేడు హైదరాబాద్ వేదికగా ఈ రెండు జట్ల మధ్య కీలక మ్యాచ్ జరగనుంది. ఆడిన అన్ని మ్యాచ్‌లలోనూ గెలిచి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న రియాన్ పరాగ్ సేనను ఎదుర్కోవడం సన్‌రైజర్స్‌కు కఠిన సవాల్‌గా మారింది. ముఖ్యంగా రాజస్థాన్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీని కట్టడి చేయడంపైనే ఎస్ఆర్‌హెచ్ విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి.ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ బౌలింగ్ విభాగం తీవ్రంగా నిరాశపరుస్తోంది.




కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్ మినహా మిగిలిన నాలుగు మ్యాచ్‌లలో మూడుసార్లు నిర్దేశించిన లక్ష్యాన్ని కాపాడుకోవడంలో బౌలర్లు విఫలమయ్యారు. ఈ బలహీనతలే జట్టును ఆందోళనకు గురిచేస్తున్నాయి. మరోవైపు వైభవ్ సూర్యవంశీ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. జోష్ హాజిల్‌వుడ్, జస్ప్రీత్ బుమ్రా వంటి మేటి బౌలర్ల బౌలింగ్‌లోనే ఏమాత్రం బెరుకు లేకుండా విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. హైదరాబాద్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలించే అవకాశం ఉండటంతో సన్‌రైజర్స్ బౌలర్లు సరైన ప్రణాళికతో బౌలింగ్ చేయకపోతే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. ఇప్పటివరకు సన్‌రైజర్స్ జట్టు సూర్యవంశీని ఎదుర్కోనప్పటికీ, అతని ప్రమాదకర బ్యాటింగ్ గురించి వారికి బాగా తెలుసు. అతడిని ఆరంభంలోనే పెవిలియన్‌కు పంపకపోతే, సన్‌రైజర్స్ బౌలర్లకు కష్టాలు తప్పవని విశ్లేషకులు భావిస్తున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE



## కొత్త లుక్‌లో రామ్ చరణ్... 'ఎస్క్వైర్' కవర్‌పై పవర్‌ఫుల్‌గా గ్లోబల్ స్టార్!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ మరోసారి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ప్రఖ్యాత 'ఎస్క్వైర్ ఇండియా' మ్యాగజైన్ లేటెస్ట్ ఎడిషన్ కవర్ పేజీపై ఆయన మెరిశారు. ఈ సందర్భంగా మ్యాగజైన్, రామ్ చరణ్‌ను "ప్రస్తుత తరాన్ని ప్రభావితం చేస్తున్న గ్లోబల్ ఫోర్స్" అని, "భారతీయ సినిమాకు ఒక ముఖ్యమైన ముఖచిత్రంగా నిలిచారు" అని అభివర్ణించింది."రామ్ చరణ్ సినీ ప్రయాణాన్ని సెలబ్రేట్ చేస్తూ, ఆయన్ను మునుపెన్నడూ చూడని సరికొత్త రూపంలో మా కవర్‌పై ఆవిష్కరిస్తున్నాం" అని ఎస్క్వైర్ ఇండియా తన కథనంలో పేర్కొంది. ఈ ఫోటోషూట్‌ను ప్రత్యేకంగా హాంకాంగ్‌లో నిర్వహించినట్లు సమాచారం. ప్రస్తుతం రామ్ చరణ్, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ నుంచి స్వల్ప విరామం తీసుకుని ఆయన హాంకాంగ్‌లో జరిగిన ఈ ఫోటోషూట్‌లో పాల్గొన్నారు. విశేషమేమిటంటే, 'పెద్ది' సినిమా కోసం మెయింటైన్ చేస్తున్న హెయిర్‌స్టైల్‌తోనే ఆయన ఈ షూట్‌లో కనిపించారు. దీంతో ఆయన లుక్‌పై అభిమానుల్లో మరింత ఆసక్తి పెరిగింది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## మృణాల్ ఠాకూర్ కు నాగ్ అశ్విన్ కీలక సూచన

'సీతారామం' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టిన మృణాల్ ఠాకూర్, తాజాగా అడివి శేష్ సరసన నటించిన 'డెకాయిట్' చిత్రంతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. ఈ సినిమా సక్సెస్ మీట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన స్టార్ డైరెక్టర్ నాగ్ అశ్విన్, మృణాల్ నటనపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆమెను భారతీయ చిత్ర పరిశ్రమలోని దిగ్గజ నటీమణులతో పోల్చారు.మృణాల్‌లోని నటనను, గ్రేస్‌ను అభినందిస్తూ.. గతంలో భారతీయ వెండితెరను ఏలిన స్మిత పాటిల్, మధుబాల వంటి లెజెండరీ నటీమణులు మృణాల్‌లో కనిపిస్తారని నాగ్ అశ్విన్ కొనియాడారు. "అంతటి గొప్ప నటీమణులు చాలా అరుదుగా ఉంటారు, మృణాల్ ఆ కోవకు చెందిన నటి" అని ఆయన పేర్కొన్నారు.కేవలం ప్రశంసించడమే కాకుండా, మృణాల్‌కు ఒక కీలకమైన సలహా కూడా ఇచ్చారు నాగ్ అశ్విన్. "నీవు చాలా గొప్ప స్థాయి ఉన్న నటివి. చిన్న చిన్న పాత్రలు లేదా ప్రాధాన్యత లేని సాధారణ క్యారెక్టర్లు చేసి నీ స్థాయిని తగ్గించుకోవద్దు. ఎప్పటికీ గుర్తుండిపోయే గొప్ప పాత్రలనే ఎంచుకో" అని ఆయన సూచించారు. ఒక అగ్ర దర్శకుడు బహిరంగంగా ఒక హీరోయిన్ కెరీర్ పట్ల ఇంతటి శ్రద్ధ చూపడం విశేషం. నాగ్ అశ్విన్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, మృణాల్ అభిమానులు ఆమెను 'ఈ తరం మధుబాల' అంటూ సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు.





## త్రిష ఇంటికి బాంబు బెదిరింపు

చెన్నైలో ప్రముఖ నటి త్రిష కృష్ణన్ నివాసానికి బాంబు బెదిరింపు రావడం కలకలం రేపింది. గుర్తుతెలియని వ్యక్తులు ఈమెయిల్ ద్వారా పంపిన ఈ హెచ్చరికతో పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. పూర్తి వివరాల్లోకి వెళితే... చెన్నైలోని తేనాంపేట్ ప్రాంతంలో ఉన్న త్రిష నివాసంలో బాంబు పెట్టినట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు ఆ ప్రాంతాన్ని తక్షణమే తమ ఆధీనంలోకి తీసుకుని, భద్రతను కట్టుదిట్టం చేశారు. బాంబ్ స్క్వాడ్ నిపుణులు రంగంలోకి దిగి ఇంటి లోపల, పరిసర ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అయితే, ఎక్కడా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ బెదిరింపు కేవలం ఒక తప్పుడు సమాచారం అని పోలీసులు ధృవీకరించారు. ఈ తప్పుడు బెదిరింపు ఈమెయిల్ ఎక్కడి నుండి వచ్చింది? ఎవరు పంపారు? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను గుర్తించేందుకు సైబర్ క్రైమ్ విభాగం సాంకేతిక ఆధారాలను సేకరిస్తోంది. ప్రజల్లో భయాందోళనలు కలిగించే ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రముఖుల నివాసాలను లక్ష్యంగా చేసుకుని వస్తున్న ఇలాంటి బెదిరింపుల నేపథ్యంలో, చెన్నై పోలీసులు నగరంలోని సెలబ్రిటీల ఇళ్ల వద్ద నిఘాను పెంచారు. ఈ ఘటనతో త్రిష అభిమానులు కాస్త ఆందోళనకు గురైనప్పటికీ, అది వదంతి అని తేలడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM